# గొల్లకురుమ కుర్వ యాదవుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం





మక్తల్, ఆగస్టు 28(తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఉన్న గొల్ల కురుమ కుర్వ యాదవుల అభివృద్ధి లక్ష్యంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా, మక్తల్ నియోజవర్గం, మగనూర్ మండలం, కోల్పూర్ గ్రామంలో సోమవారం గొల్ల కురుమ కుర్వ యాదవులకు 12 యూనిట్ల గొర్రెలను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన యాదవులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు.

# కురుమ యాదవుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం


నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, ఆగష్టు 28(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా కేంద్రం మక్తల్ నియోజక వర్గంలోని మాగనూర్ మండలం కొల్పూర్ గ్రామంలో మక్తల్ ఎమ్మెల్యే శ్రీ చిట్టెం రాంమోహన్ రెడ్డి పర్యటించి గొల్ల కురుమ యాదవులకు మంజూరు అయిన 27 యూనిట్ లకు సంబంధించిన గొర్రె పిల్లలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ

గొల్ల కురుమ యాదవుల అభివృద్ధి కోసం ప్రభుత్వ లక్ష్యంగా రూపొందించిన పథకం కావున అర్హులు అయినా ప్రతి ఒక్కరూ లబ్ది పొందాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీదర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 42 కి.మీ పరుగును పూర్తి ....రికార్డు

**- రికార్డు కొట్టేసిన శివనెనిగూడెం వాసి**



చిట్యాల, ఆగష్టు 28(తీన్మార్ న్యూస్): హాలియా ఎక్సైజ్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు శివనేనిగూడెంకు చెందిన రుద్రవరం అనిల్ హైదరాబాద్ లో నిన్న జరిగిన దేశంలోనే రెండవ అతిపెద్ద మారథాన్ పరుగులో 42 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 4గంటల 50నిమిషాల్లో పూర్తి చేసి రికార్డు కొట్టేశారు. ఆరోగ్యంపై మక్కువ, ఇష్టంతో క్రమం తప్పకుండా ప్రతి రోజు 10 కి.మీ పరిగెడుతుంటానని వారు తెలిపారు. ప్రతి ఏటా హైదరాబాద్ సహా పలు నగరాల్లో నిర్వహించే పలు రన్నింగ్ కార్యక్రమాల్లో పాల్గొంటుంటారు. ఇప్పటివరకు పలు నగరాల్లో జరిగిన 42 కి.మీ, 21 కి.మీ మారథాన్లో పాల్గొని పూర్తి చేశారు. వచ్చే ఏడాది జనవరి 21న ముంబై లో జరుగనున్న టాటా ముంబై మారథాన్ లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఆదివారం హుస్సేన్ సాగర్ తిరానా హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సివి ఆనంద్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ రోనాల్డ్ రాస్ జండా ఊపి ప్రారంభించారు. నగరంలోని 12 పార్కులను కలుపుతూ హైదరాబాద్ రనర్స్ పరుగు పెట్టారు. నెక్లెస్ రోడ్ ట్యాంక్ బండ్, ఖైరతాబాద్, పంజాగుట్ట, సోమాజిగూడ, బంజారాహిల్స్, మాదపూర్, హైటెక్ సిటి, రాయదుర్గం, గచ్చిబౌలి మీదిగా గచ్చిబౌలి స్టేడియానికి సాగింది. ఈ రన్ లో దాదాపు 20 వేల మంది రన్నర్స్, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ సీఈఓకు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ఘన సన్మానం

**ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి**



ములుగు, ఆగస్టు 28 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా పరిషత్ సీఈవో ప్రసూనా రాణికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి మరియు ములుగు జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆగస్టు 15న రాష్ట్ర ముఖ్యమంత్రిచే ఉత్తమ ఉద్యోగినిగా సత్కరించబడటాన్ని పురస్కరించుకొని ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ జెడ్పి సీఈఓ ప్రసూన రాణి లాంటి పట్టుదల గల అధికారులు ములుగు జిల్లా లో ఉన్నారని అలాగే ములుగు జిల్లా అభివృద్ధి కోసం ఉద్యోగ ఉపాధ్యాయులందరూ సమిష్టి గా కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను కొనియాడారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా జడ్పీ సీఈఓ ప్రసునా రాణి మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాల కారణంగా ములుగు జిల్లా అతలాకుతలమైన సందర్భంలో జిల్లా జడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారని ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయుల పక్షాన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మలుగు జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ కన్వీనర్ మడుగురి నాగేశ్వరరావు, ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు గుల్ల గట్టు సంజీవ, టిటియు జిల్లా అధ్యక్షులు ఎండి సర్వర్ అహ్మద్, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జనగాం బాబురావు, సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు

హాట్కర్ సమ్మయ్య, జిల్లా పరిషత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బార్మావత్ శ్రీనివాసరావు, ఫోర్త్ క్లాస్ ఎంఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి కిర్మని, టీఎస్ మెసా జిల్లా అధ్యక్షులు ఎండి మక్బూల్ బాషా, టిఈఏ జిల్లా కోశాధికారి కలాలి మొగిలి, జిల్లా నాయకులు జి సుధాకర్ సాని కొమ్ము వినీత్ రెడ్డి జిల్లా నాయకులు ఏ వినాయక్ ఎం భాస్కరరావు నాయకులు జిల్లా

కె. శకుంతల మహిళా జిల్లా అధ్యక్షురాలు వి వనజ మహిళా జిల్లా నాయకురాలు ఎస్ లక్ష్మీ గుణ తేజస్విని జయ యోగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో నూతన ప్రచార రథం ప్రారంభం

**- నారాయణపేట జిల్లా అధ్యక్షులు మక్తల్ వాకిటి శ్రీహరి**



మక్తల్, ఆగస్టు 28(తీన్మార్ న్యూస్): క్రిష్ణ మండలంలోని కున్సి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో బాగంగా నూతన ప్రచార రథాలను ప్రారంభించి,

కున్సి గ్రామ ముఖ్య నాయకులతో కలిసి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే తీసుకువచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఇంటింటి ప్రచారం రథం ను మక్తల్ నియోజకవర్గ నేత నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకిటి శ్రీహరి ప్రారంబించారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బి నరసింహులు, క్రిష్ణ మండల అధ్యక్షులు రాజప్ప గౌడ, కున్సి సర్పంచ్ శంకరమ్మ, అంజప్ప గౌడ్, సిద్దప్ప, మాస్టర్ శివరాజప్ప, సౌకార్, మక్తల్ పట్టణ అధ్యక్షుడు రవి కుమార్, రహతుల్ల,

రవి కుమార్, గోవర్ధన్, ఎస్ బన్నప్ప, నాగేందర్, నారాయణ, అన్వర్, వార్డు మెంబర్ జి శరణప్ప, నల్లే శ్రీను, కావలి మనిక్యప్ప, శివు, వెంకటప్ప, బి.శరణప్ప మహదేవ్ వెంకటయ్య, మంగలి రాజు, రాజ్యం లక్ష్మప్ప, బి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# 31న జరిగే ఎంజెఎఫ్ జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలి



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 28(తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో సీనియర్ జర్నలిస్ట్ లు, మైనార్టీ జర్నలిస్ట్ ఫ్రంట్ నాయకులు షేక్ హమీద్, చిన్న బత్తిని మత్యాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 31 గురువారం రోజున రహదారి బంగ్లాలో 10 గంటలకు జరిగే మైనార్టీ జర్నలిస్ట్ ఫ్రంట్ జిల్లా స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం నూతన జిల్లా కమిటీ ఎన్నిక జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న మైనార్టీ జర్నలిస్టు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ జర్నలిస్టు మైనార్టీ జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జర్నలిస్టులు నల్ల వేణు, మహమ్మద్ షానూర్, మొహమ్మద్. ఇంతియాజ్, మొహమ్మద్.సుజావుద్దీన్, బైరపాక సీరిల్ బాబు, షేక్ రషీద్, మొహమ్మద్ కాసీం తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడి మృతి



దామరచర్ల, ఆగస్టు 28(తీన్మార్ న్యూస్): తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామపంచాయతీలో చోటుచేసుకుంది. గాంధీనగర్ గ్రామానికి చెందిన పోతులూరి శ్రీనివాస్ గౌడ్ (38) యధావిధిగా కల్లు గీసేందుకు సోమవారం నాడు ఉదయం 5 గంటలకు చెట్టు ఎక్కుతుండగా కాలుజారి కింద పడిపోవడంతో గమనించిన స్థానికులు హుటా హుటిన మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కు తరలించగా మార్గం మధ్యలో మృతి చెందడం జరిగిందని వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. శ్రీనివాస్ మృతితో గాంధీనగర్ లో విషాదం నెలకొంది. శ్రీనివాస్ కు భార్య, ఇద్దరు పిల్లల ఉన్నారు. వృత్తినే నమ్ముకొని జీవిస్తున్నటువంటి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# అనుమానంతోనే ఉపాధ్యాయుడి హత్య



కూసుమంచి, ఆగస్ట్ 28(తీన్మార్ న్యూస్): మండలంలో సంచలనం సృష్టించిన ఉపాధ్యాయుడి హత్య కేసు ను పోలీసులు మూడు రోజుల్లోనే ఛేదించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 23 వ తారీకు కూసుమంచి మండలం, నాయకన్ గూడెం గ్రామ శివారులో జరిగిన వెంకటచారి హత్య అనుమానం వలనే జరిగినట్టు ఏసిపి భస్వా రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన హత్యకు గల కారణాలు వెల్లడించారు. ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న గిరిధర్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగి. మృతుడు వెంకటచారి ఇంటికి ఎదురుగానే ఇల్లు, అయితే గత కొంత కాలంగా నిందితుడు గిరిధర్ రెడ్డి భార్యకు మధ్య వివాదాల కారణంగా దూరంగా ఉంటున్నారు. దానికి కారణం వెంకటచారి అనే అనుమానంతో హత్యకు పథకం పన్నాడు, ఈ క్రమంలోనే వెంకటచారిని ఎలాగైనా చంపాలని ప్లాన్ వేసిన గిరిధర్ రెడ్డి సూర్యాపేటకు చెందిన ముగ్గురు వ్యక్తులకు హత్య కు సుపారి ఇచ్చి ఈ నెల 23 తారీకున దారి కాపుకాసి కారు పై వచ్చి పథకం ప్రకారం హత్య చేసినట్టు వెల్లడించాడు. హత్య అనంతరం నిందితులు కిరాయికి తీసుకున్న కారులోనే పరారు అయ్యారు. ఆదివారం నేలకొండపల్లి మండలంలో పోలీసులు వాహనాలు చెక్ చేసే సమయంలో ఆటోలో వచ్చిన నిందితులు నలుగురు పోలీసులను చూసి పారిపోతుండగా నలుగురిని పట్టుకున్న పోలీసులు వారిని విచారించగా అసలు విషయం చెప్పినట్టు వెల్లడించారు. హత్య సమయంలో ఉపయోగించిన కారు బైక్లను, కత్తులను స్వాధీనం చేసుకొని నిందతులపై కేసు నమోదు చేశారు. కూసుమంచి సీఐ జితేందర్ రెడ్డి, కూసుమంచి ఎస్ఐ రమేష్ కుమార్, తిరుమలాయపాలెం ఎస్సై వరాల శ్రీనివాసు ఉన్నారు.

# బోస్టన్ ఐటిఐ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభం

**- పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

**- కళాశాల ప్రిన్సిపాల్ పాశం.అలివేలుజనార్ధన్**



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 28(తీన్మార్ న్యూస్): భువనగిరి పట్టణంలో బోస్టన్ ఐటిఐ కాలేజీలో అడ్మిషన్లు జరుగుతున్నాయని కావున పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు మరియు ఇంటర్, డిగ్రీ ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులకు బోస్టన్ ఐటిఐ కాలేజీలో అడ్మిషన్లు అందుబాటులో ఉన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పాశం. అలివేలుజనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఎలక్ట్రీషన్ మరియు పిట్టర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో మరియు గ్రామీణ పట్టణాలలో పదవ తరగతి లో మరియు ఆ పైన ఉత్తీర్ణులైన విద్యార్థులు మా కళాశాలను సంప్రదించాలని వివరాల కోసం 7013210945, 8520858005 ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరని వారు తెలిపారు. అలాగే ఈ సంవత్సరంలో పదో తరగతి రెగ్యులర్గా మరియు సప్లమెంటరీలో పాస్ అయిన విద్యార్థులకు స్కాలర్షిప్ అవకాశం ఉన్న వాళ్ళకు ఉచితంగా అడ్మిషన్ పొందవచ్చునని తెలిపారు. అలాగే మా కళాశాల పరిసర ప్రాంతంలో హాస్టల్ వసతులు కూడా ఉన్నాయని అలాగే మా కళాశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అప్రెంటిస్షిప్ మేళా మరియు జాబ్ మేళా నిర్వహించి అప్రెంటిస్షిప్ మరియు ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుంది అని తెలిపారు. అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని కళాశాల ప్రిన్సిపాల్ పాశం.అలివేలుజనార్ధన్ తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**ఆర్.డి.ఓ. కె. సత్యపాల్ రెడ్డి**

ములుగు, ఆగస్టు 28 (తీన్మార్ న్యూస్): సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్.డి.ఓ. కే. సత్యపాల్ రెడ్డి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.

ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కరించాలని ఆర్.డి.ఓ. అధికారులను ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం (41) దరఖాస్తులు రాగా, అందులో (22) రెవెన్యూ, (4) పెన్షన్, (15) ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. స్వీకరించినవాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, చీఫ్ ప్లానింగ్ అధికారి ప్రకాష్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజ్ కుమార్, జిల్లా మత్స్య శాఖ అధికారి శ్రీపతి, డి సి ఓ సర్దార్ సింగ్, డి.సి.యస్.ఓ అరవింద్ రెడ్డి, డి.యం.డి.సి.యస్.ఓ రాములు,డి టి డి ఓ దేశిరాం, జిల్లా వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకు అండగా సీఎం కేసీఆర్



మక్తల్, ఆగస్టు 28(తీన్మార్ న్యూస్): పేదింటి ఆడపడుచులకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉంటూ సాయం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు.

నారాయణపేట జిల్లా మక్తల్ కార్యాలయంలో సోమవారం 71 కళ్యాణలక్ష్మి 5 షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే చిట్టెం పంపిణీ చేశారు.

ఆడపిల్లల పెళ్లిల కోసం కుటుంబ ఆర్థిక ఇబ్బందులకు గురి కాకూడదని ఉద్దేశంతో కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.

# సత్యమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన శ్రీహరి





మక్తల్, ఆగస్టు 28(తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గం పరిధిలోని గుడిగండ్ల గ్రామంలో సోమవారం కావాలి సత్యమ్మ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న నారాయణపేట జిల్లా అధ్యక్షుడు మక్తల్ నియోజకవర్గ సీనియర్ నాయకులు వాకిటి శ్రీహరి వారి పార్థివవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సత్యమ్మ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# భారత తటస్థ వైఖరి లాభించేనా..

రష్యా–ఉక్రెయిన్ వ్యవహారంలో భారత్ తటస్థ వైఖరి అవలంబిస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో భారత్ ముందు ఇంతకన్నా దారి లేదనే చెప్పాలి. శాంతిని ఉపదేశించి.. యుద్ధం వీడి చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. భారత్కోరినా పుతిన్ వెనక్కి తగ్గలేదు. ప్రపంచం యావత్తూకోరినా పుతిన్ వెనక్కు తగ్గేలా లేరు. ఈ క్రమంలో భారత్ ఎలాంటి నిర్ణయం తీసుకున్న పెద్దగా ప్రభావం ఉండదని గమనించాలి. భారత్ వైఖరిని తప్పుపడుతున్న వారు ఇంతకన్నాఏం చేయగలరో చెప్పాలి. ఉక్రెయిన్‌పై దాడి జరిగిన దరిమిలా ఇప్పటి వరకు ప్రపంచదేశాలు ఏమీచేయలేక పోయాయి. తమను ఒంటరిగా వదిలేశారిన ఉక్కెయిన్ అధ్యక్షుడే వాపోయాడు. అయితే, భారత్ తటస్థ వైఖరి పట్ల పాశ్చాత్య దేశాలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. రష్యాతో భారత్‌కు ఉన్న సంబంధాల నేపథ్యంలో యుద్ధం జరగకుండా ఆపగలదని ఉక్రెయిన్ భావిస్తున్నా..అదంతా భ్రమేనని భావించాలి. ఎందుకంటే రష్యా అధ్యక్షుడు పుతిన్ తీసుకున్న నిర్ణయాన్ని ఆపడం ఎవరి తరమూకాదు. ఇప్పుడు ప్రపంచమంతా వ్యతిరేకిస్తేన్నా ఆయన దాడులను ఆపడంలేదు. భారత్ తటస్థంగా ఉండిపోవ డంతో పాశ్చాత్య దేశాలు ఆగ్రహంగా ఉన్నాయి. అయితే రష్యాకువ్యతిరేకంగా ఉన్నావచ్చే ఉపయోగం కూడా ఉండదు. ఉక్రెయిన్ సమస్యపై భారతదేశం సందిగ్ధత ఇలాగే కొనసాగితే, అది అమెరికా, ఫ్రాన్స్ వంటి దేశాలతో అభివృద్ధి చెందుతున్న వ్యూహాత్మక సంబంధాలను ప్రమాదంలో పడేస్తుందని కొందరి వాదనగా ఉంది. . సరిహద్దుల్లో చైనా ఆగడాలను ఎదుర్కొవడం భారత్‌కు కష్టతరం అవుఉందని కొందరు అంటున్నారు. అమెరికా, ఫ్రాన్స్‌తో పాటు పాశ్చాత్య దేశాల మద్ధతు ఇండియాకు అవసరం. కానీ, ఇలా తటస్థంగా ఉంటే.. ఒకవేళ చైనా భారత్‌పై దాడి చేసిన్లటైతే ప్రపంచ దేశాల మద్ధతు కూడగట్టడం కష్టమవు తుందని కొందరి వాదనగా ఉంది. అయితే ఈ రెండు సమస్యల తీవ్రత వేరు. బలమైన దేశాలైన ఆస్ట్రేలియా, జపాన్ రెండూ పుతిన్ చర్యను తీవ్రంగా వ్యతిరేకించి.. అమెరికా పంచన చేరాయి. భారత్ మాత్రం ఇప్పటికీ మౌనంగా ఉంటూ ఒంటరిగా మిగిలిపోయింది. 1962 దక్షిణ టిబెట్‌ను విముక్తి కల్పించే నెపంతో చైనా ఇండియాపై మెరుపుదాడికి పాల్పడింది. అలాంటి దాడినే అరుణాచల్ ప్రదేశ్‌పై చేస్తే ఇండియా పరిస్థితి వేరుగా ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఉక్రెయిన్‌పై పుతిన్ చర్యలను భారత్ ఖండించకపోతే.. చైనా విషయంలో ప్రపంచ మద్ధతు పొందడం కష్టతరం అవుతుందన్ని మరికొందరి వాదనగా ఉంది. ఇప్పటికే హిమాలయాల్లో చైనా అలజడి మరింత పెరిగింది. విస్తృతమైన సైనిక విన్యాసాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉన్నా..రష్యాను నిలువరించే వక్తి భారత్‌కు లేదని తెలుసుకోవాలి. అమెరికా తదితరయూరప్ దేశాలకే పుతిన్ లొంగడం లేదు. ప్రస్తుత సంక్షోభ సమయంలో రష్యాకు మద్ధతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న దేశాలన్నింటికీ అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ తీవ్రంగా హెచ్చరించారు. తగిన మూల్యం చెల్లించుకుంటారంటూ వారింగ్ ఇచ్చారు. ఇక రష్యాకు వ్యతిరేకంగా పాశ్చాత్య దేశాలు భారీ ఎత్తున ఆంక్షలు విధించాయి. నాటోలో చేరాలనే ఉక్రెయిన్ సంకల్పం.. పుతిన్‌ను కలవర పెట్టింది. ఆ భయం కారణంగానే పుతిన్ ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించారు. సైనిక దాడిని ప్రారంభించడానికి ముందు ఉక్రెయిన్ ప్రత్యేక జాతీయత వాదనను పుతిన్ తిరస్కరించారు. రష్యా భద్రతను దాడికి కారణంగా చూపారు. ఈ కారణం భారత్‌కు కొంత ఊరటగానే చెప్పవచ్చు. ఎవరి భద్రతా కారణాలు వారికి ఉంటాయి. భద్రతా పరమైన సమస్యల పరిష్కారం లో కల్పించుకోవడం అనేది అతి అవుతుందని భారత్ వాదించే అవకాశం ఉంది. అయితే, పుతిన్ ఉక్రెయిన్‌పై దాడి చేయడం ద్వారా ప్రమాదంలో పడ్డారు. రష్యా తీరు యావత్ ప్రపంచాన్ని ఆర్థికంగా దెబ్బతీస్తోంది. ఫలితంగా.. రష్యాను చాలా దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ యుద్ధ ప్రభావం భారత్‌పైనా ఉన్నప్పటికీ.. రష్యాను వ్యతిరేకించడం అనేది కష్టమైన పనే అని చెప్పాలి. ఎందుకంటే రష్యాతో భారత్‌కు కొన్ని దశబ్దాలుగా మంచి స్నేహ బంధం ఉంది. ఇకపోతే రేపు ఇదే ధోరణిలో చైనా తైవాన్‌పై దాడికి దిగితే భఆరత్ ఆక్రమిత కాశ్మీర్‌లో అడుగు పెట్టడానికి అవకావం వస్తుంది. కాబట్టి రష్యా విషయంలో భారత్ తీసుకున్న నిర్ణయం ఓ రకంగా మంచిదనే చెప్పాలి. అలాగే మిన్నకుండా ఉండలేదు. పుతిన్‌తో మాట్లాడిన భారత ప్రధాని మోడీ కాల్పుల విరమణ ప్రతిపాదనను చేశారు. ఇప్పటికే ఉక్రెయిన్ రాజధాని కీవ్‌ను దాదాపుగా తమ ఆధీనంలోకి తీసుకున్న రష్యన్ బలగాలు.. ఇప్పు మరో నగరంపైపు దూసుకెళ్తున్నారు. రష్యా మెరుపుదాడులతో ఉక్రెయిన్ అతలాకుతలం అవుతోంది. ఈ నేపథ్యంలో ఇతర దేశాల సాయం కోరుతోంది ఉక్రెయిన్. ఆదేశ అధ్యక్షుడు ప్రపంచ దేశాలకు ఫోన్ చేసి మరీ సాయం అర్థిస్తున్నారు. అండగా నిలవాలని కోరుతున్నారు. ఇకపోతే.. రష్యా దాడుల నేపథ్యంలో భారత్ బాధ్యత మరింత పెరిగిందనే చెప్పాలి. రష్యాను నిలువరించగల శక్తి ఒక్క భారత్‌కే ఉందని ఉక్రెయిన్ భావిస్తోంది. అందుకే తమకు అండగా నిలవాలని, యుద్ధం ఆపేలా రష్యాకు సూచించాలని ఉక్రెయిన్ ప్రభుత్వం అర్థించింది. అందుకేతక్షణమే యుద్ధాన్ని విరమించి, దౌత్యపరమైన చర్చలు జరపాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్‌లో విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ రష్యా ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. పైగా.. దేశ భద్రతా కారణాల రీత్యా ఈ చర్యలు తప్పడం లేదని, దీనిని ఇతర దేశాలు అర్థం చేసుకోవాలని పుతిన్ కోరారు.

# ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పింఛన్లు అమలు

**– పెరిగిన సంపద పేద ప్రజలకు పంచాలనేదే కెసిఆర్ లక్ష్యం**

**– జిల్లాలోని వికలాంగులకు నూతన పెన్షన్లు**

**– గిరిజన స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్**



ములుగు, ఆగస్టు 28 (తీన్మార్ న్యూస్): పేద ప్రజలు సంతోషంగా ఉండాలని దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా పింఛన్లు అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణా ఒక్కటేనని గిరిజన స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ గిరిజన భవనంలో ఏర్పాటు చేసిన జిల్లాలోని వికలాంగుల ఆసరా పించన్ల పెంపు పంపిణి కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యఅతిధిగా పాల్గోన్నారు.

ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ప్రజల మనస్సు నిండ, కడుపునిండా వచ్చే నవ్వులే రాష్ట్ర ముఖ్యమంత్రికి దీవెనలని అన్నారు. అన్ని అవయవాలు పనిచేసిన వక్రబుద్ధితో ఉన్నవారే అసలైన దివ్యాంగులని, ఎటువంటి కల్మషం లేకపోయిన విధివశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారు దైవసమానులని, వారు సమాజంలో చులకన భావానికి గురికాకుండ, సగౌరవంతో బ్రతకాలని వికలాంగులను అక్కున చేర్చుకుని రూపాయలు 4016 లను అందిస్తున్న ఎకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. జిల్లాలోని 9 మండలాల్లో 39893మందికి పించన్లను అందించగా, అందులో 4115 వికలాంగులు ఉన్నారన్నారు. 4115 మంది వికలాంగులకు రూపాయలు 4016 చోప్పున 1,65,25,840 రూపాయలను పించన్ల రూపంలో అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సంపద పెరిగిందని పెరిగిన సంపదను పేదలకు పంచాలని లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు పరుస్తున్నారని అన్నారు. స్వతంత్ర్యం వచ్చిన తరువాత కూడా తెలంగాణలోని సంపద ఎత్తుకుపోవడంతో సరిపడా నీళ్లు, కరెంటు లేక అరిగోసల పడ్డరోజులను గడిపామన్నారు. సరైన ఉపాది లేక ఉన్న ఊళ్లను వదిలి వలసలు పోయి బ్రతికే దుస్థితిలో తెలంగాణ ప్రాంతం ఉండేదని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పూర్వం వికలాంగులను సమాజం, ప్రజాప్రతినిధులు చులకన బావంతో చూసే వారని, వారికి 50 రూపాయల నుండి 200 వరకు ఎటుచాలని పించను మాత్రమే ఇచ్చేవని తెలిపారు. కొత్తగా ఎవరికైన పించను కావాలంటే, ఎవరైన చనిపోతే వారిస్థానంలో కొత్తపించను ఇచ్చే స్థితి నెలకొందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవర్బావం తరువాత రాష్ట్రంలో పెరిగిన సంపద తిరిగి పేదలకే దక్కాలని రూపాయలు 2000 పించను అందించుకోవడం జరిగిందని అన్నారు. ఇటీవల వికలాంగుల పించనును 4016 లకు పెంచుకోవడం మాత్రమే కాకుండా జూలై మాసం నుండి బ్యాంకు ఖాతాల్లో పించను సోమ్మును జమచేయడం కూడా జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రవేశ పెట్టిన వివిధ సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజల అవసరాలకు తగిన విధంగా పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రజలు కొరక ముందే వివిధ కులాలకు సంబందించిన పథకాలను వారికి చేకూర్చే విదంగా ప్రవేశపెటడం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి దళితులకు దళిత బంధు, బీసీలకు బీసీ బందు, మైనార్టీలకు మైనార్టీ బందు, ఇంటిస్థలం ఉన్నవారికి గృహలక్ష్మి పథకం ద్వారా మూడు లక్షల రూపాయలను అందిస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. వితంతువులకు, వికలాంగులకు, వృద్ధులకు, నెల నెల పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వం అని ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ప్రజలకు ఏవైతే అవసరాలు ఉంటాయో వాటిని గుర్తించి వారు నిత్యజీవితంలో అభివృద్ధి చెందే విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారనిఅన్నారు. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ కు మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పీ చైర్మన్ బడే నాగ జ్యోతి మాట్లాడుతూ,

ప్రజల సంక్షేమం కోసం వికలాంగుల కోసం దివ్యాంగుల కోసం పెన్షన్ పెంచడం అలాగే కారుణ్య నియామకాలు ఇవ్వడం స్వయం ఉపాధి లబ్ధి పొందిన మహిళలు స్వయంగా ఎదగాలని కుట్టుమిషన్లు అందించడం జరిగిందని మహిళలు అభివృద్ధి చెందితే ఆ గ్రామం ఆ జిల్లా ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. దివ్యాంగుల అలన పాలన అందించి వారు ఆదరింపబడాలనే దిశగా పించన్లను అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. గతంలో సరైన పించను దారులకు సరైన ఆదరణ ఉండేది కాదని, తెలంగాణ ఆవిర్బావం అనంతరం ప్రజల కష్టాలు దూరం చేసేలా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.

అనంతరం మంత్రి 26 మంది లబ్ధిదారులకు మైనార్టీ బందు 26 లక్షల చెక్కుల పంపిణీ చేశారు.

ఇ శ్రమ్ కార్డులో పేరు నమోదై శిక్షణ పొందిన మహిళలకు నాక్ అకాడమీ వారి సౌజన్యంతో 48 మంది మహిళలకు కుట్టు మిషన్ ల పంపిణీ చేశారు.జిల్లా యువజన క్రీడల శాఖ అధ్వర్యంలో టీషర్ట్ లను పంపిణీ చేశారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు టేబుల్ పుస్తకాలను అందించారు. ప్రభుత్వ సర్వీసులో మరణించిన కుటుంబాలలోని వారసులకు 11 మంది జూనియర్ అసిస్టెంట్స్ కు కారుణ్య నియామకాలు ఉత్తర్వులను అందచేశారు. అంగన్‌వాడీటీచర్లకు కిట్లను అందచేశారు. వికలాంగుల ఆర్థిక పునరావాస పథకం రుణాలు 14 మంది పిడబ్ల్యుడి సభ్యులకు 9.50 లక్షలను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఎ పి.ఓ. అంకిత్, ఓఎస్ డి అశోక్ కుమార్, రెడ్ కో ఛైర్మన్ సతీష్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య,డిఆర్ డి ఓ నాగపద్మజా, ఎంపీపిలు, జెడ్పీటిసిలు,ఎంపీటిసి లు, క్లోప్షన్ మెంబర్లు, సంబంధిత అధికారులు, వికలాంగులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# వసతులు లేక సతమతమవుతున్న విద్యార్థులు

**సౌకర్యాలు మెరుగుపరచాలని ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేత**



హన్మకొండ, ఆగస్టు 28 (తీన్మార్ న్యూస్): కేసముద్రం మండలం కేంద్రంలో ఉన్న గురుకుల మరియు మోడల్ స్కూల్లో సమస్యలు పరిష్కరించి, మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ కి పిడిఎస్యు ప్రతినిధి బృందం కేసముద్రం మండల కేంద్రంలో వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్, కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి కామగోని శ్రావణ్ మాట్లాడుతూ కే సముద్రం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరిజన గురుకుల కళాశాల భవనానికి ప్రహరి గోడ లేకపోవడం వలన విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రహరీ లేకపోవడం వలన చుట్టూ చెట్లపొదలతో ఉండటం వలన వాటి నుండి పాములు, తెల్లు కళాశాల ఆవరణంలోకి వస్తున్నాయని, భవనంలో తరగతి గదులు ఇప్పటివరకు పూర్తిగా నిర్మించలేదని, భవన నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో నిర్మించకపోవడం వల్ల విద్యార్థినులకు అసౌకర్యానికి గురవుతున్నారని, ఇట్టి విషయం అనేకసార్లు అధికారుల వద్ద మొరపెట్టుకున్న సమస్య పరిష్కరించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కల్వల గ్రామంలో 630 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు ఉన్న మోడల్ స్కూల్లో కేవలం విద్యార్థినులకు మాత్రమే మరుగుదొడ్లు ఉన్నాయని, అది కూడా పూర్తిస్థాయిలో సరిపడా లేవని, విద్యార్థులకు మాత్రం అసలే లేని పరిస్థితి ఉందని, వసతులు ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ఇంటర్వెల్ లో విద్యార్థులు మూత్ర విసర్జనకు పాఠశాల కాంపౌండ్ బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు తెలిపారు. ప్రగతి భవన్ కట్టడానికి, సచివాలయం నిర్మాణానికి రోజుల వ్యవధిలోను నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నారు కానీ, ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలలో మౌలిక వసతులు కల్పించడానికి ఎందుకు నిధులు కేటాయించట్లేదని వారు ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రభుత్వ పాఠశాలలకు అభివృద్ధి చేసుకోవచ్చని మాట్లాడిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ విద్యారంగం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ నిధులు కేటాయించట్లేదని వారు విమర్శించారు.

**డిమాండ్స్:**

1) గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలకు శాశ్వత ప్రాతిపదికన పూర్తిస్థాయిలో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలి.

2) కల్వల మోడల్ స్కూల్లో మరుగుదొడ్ల నిర్మాణం విద్యార్థుల సంఖ్య కనుగుణంగా తక్షణమే నిర్మించాలి.

3) విద్యార్థిని, విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలి.

4) కేసముద్రం మండల కేంద్రంలో ఉన్న గిరిజన గురుకుల కళాశాల నూతన భవన నిర్మాణం పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలి.

5) ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు చేయాలి అని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరుణ్ కుమార్, వంశీ, అభిరామ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.


# నా గ్రామ కవిత్వం....



నా పల్లెతల్లి ఎదురుచూస్తుంది – నన్ను చేరదిసె నాయకుడు ఎప్పుడొస్తాడని
స్మశాన వాటిక కన్నీళ్లతో కోరుతున్నది – చివరి చూపు అయినా వెలుతురులో చూసుకొమ్మని
గ్రామ దేవ దేవతలు మౌనంగా పిలుస్తున్నారు – వారానికి ఒక్కసారైనా దీపం వెలిగించమని
నిరుపేద తల్లులు భయంతో రోదిస్తున్నారు – మద్యం వలన కొడుకుల జీవితాలు నాశనం అవుతున్నాయని
చెరువుల్లోని గంగమ్మ కన్నీరు పెడుతుంది – మత్స్యకారుల పొట్ట కొట్టొద్దని
వృద్దులు, విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు – ఇంత పెద్ద ఊరిలో చిన్న బస్టాండ్ ఏర్పాటు చేయమని
గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు – యువత పాలన రావాలని
బడి గంట బాధతో ఆహ్వానిస్తుంది – అలనాటి కళ ఎప్పుడు తెస్తారని......

**కోర్వి శ్రీనివాస్ M.A (B.Ed) యువజన సంఘం నాయకుడు**
**కనగల్ మండలం, నల్లగొండ జిల్లా.**

# పేద కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ



రాజాపేట, ఆగస్టు 28(తీన్మార్ న్యూస్): మండలంలోని బొందుగుల గ్రామంలో ఆదివారం ఆఖండ భారత యూత్ ఆర్గనైజేషన్ అధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, రాజాపేట మండల ప్రెస్ కమిటీ చైర్మన్ కంచర్ల రామచంద్ర రెడ్డి, ఆర్గనైజేషన్ సభ్యులు అనసూయ, రోహిత, వినోద్, సాయి, శశి, బబ్లూ, హెల్పింగ్ హాండ్స్ తదిరదులు పాల్గొన్నారు.

# 4 సంవత్సరాల నుండి నా ఫించను ఎందుకు వస్తలేదు....?

**– సమాచార హక్కు దరఖాస్తు వేసి వివరాలు అడిగిన కానుగుల అండాలు**




భువనగిరి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 29(తీన్మార్ న్యూస్): జిల్లాలోని చౌటుప్పల్ మండలం, పిపల్ పహాడ్ గ్రామంలోని కానుగుల అండాలు భర్త సత్తయ్య మార్చి 29 – 2019 లో సహజ మరణం చెందారు. భర్త మరణాంతరం మరణ ధృవీకరణ పత్రం తో ఆమె వితంతు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోగా ఇప్పటివరకు తనకి పింఛను రావడం లేదు.

గ్రామ పంచాయతీ లో అడిగితే మండల కార్యాలయనికి వెళ్ళమని అక్కడికి వెళితే జిల్లా కార్యాలయం కి వెళ్ళమని అక్కడికి వెళ్లిన కూడా తనకి న్యాయం జరగకపోగా సెర్ప్ ఆఫీస్ లో పెండింగ్ ఉంది అని చెప్పి అధికారులు కాలయాపన చేస్తూన్నారు. ఇట్టి సమస్య పై ఆర్టీఐ రక్షక్ టీమ్ పింఛను సమస్య పరిష్కారం కోసం ఆర్టీఐ రక్షక్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్టీఐ సతీష్ కానుగుల అండాలు చేత కలెక్టర్ కార్యాలయం లో నాకు ఫించను రాకపోవడానికి గల కారణాలు తెలపాలని సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని ఇవ్వాలని అడిగారు. అనంతరం ఈ సమస్యను ఆర్టీఐ రక్షక్ టీం కలెక్టర్ దృష్టి కి కూడా తీసుకెళ్లి ఇట్టి సమస్యను తక్షణమే అధికారులు చొరవ తీసుకుని పింఛను వచ్చే విధంగా తన సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని ఆర్టీఐ రక్షక్ టీమ్ తరపున కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ రక్షక్ చౌటుప్పల్ మండల కమిటీ టీమ్, రోశనగరి యాదయ్య, బుగ్గ రాములు, కోళ్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల తొలగింపు నోటీసులపై రాస్తారోకో

గుంటూరు : స్థానిక విద్యానగర్ నుండి సుద్దపల్లి డొంక పంప్ హైస్ వరకూ ఏర్పాటు చేసిన యుజిడి పైప్‌లైన్ కూలిపోయే స్థితిలో ఉన్నందున, పైప్‌లైన్‌పై ఉన్న ఇళ్ల తొలగింపునకు స్థానిక పాతగుంటూరులోని జున్నూషాహిద్ నగర్ వాసులకు జిఎంసి అధికారులు నోటీసులు ఇవ్వటాన్ని వ్యతిరేకిస్తూ కాలనీ వాసులు పొన్నూరు రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు. కాలనీ మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో రాస్తారోకోలో పాల్గొని సుమారు రెండు గంటలపాటు నిరసన తెలిపారు. దీంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. స్థానిక ఎమ్మెల్యే ముస్తఫా రాస్తారోకో వద్దకు వచ్చి మద్దతు తెలిపారు. న్యాయం జరిగే విధంగా చూస్తానని చెప్పారు. అయితే లిఖితపూర్వక హామీ ఇవ్వాలని కాలనీవాసులు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడు తూ ఈ అంశాన్ని ఆధారం చేసుకొని కొందరు రాజకీయం చేయాలని చూస్తున్నారని అని వెళ్లిపోయారు. కార్పొరేటర్ మీరావలి అక్కడికి వచ్చి ప్రజలతో మాట్లాడారు. కొచ్చిన బుల్డోజర్‌ను అక్కడి నుండి పంపించి వేయటంతో రాస్తారోకో ప్రజలు విరమించారు. పైప్‌లైన్ కూలిపోయే స్థితిలో ఉందని, వాటిపై నిర్మించిన ఇళ్లూ కూడా కూలిపోతాయని ఇంజినీరింగ్ అధికారులు నివేదిక ఇచ్చారని నోటీసుల్లో పేర్కొన్నారు. న్యాయం జరిగే విధంగా చూస్తానని చెప్పారు.

# బస్సు సదుపాయం కల్పించాలని కోరుతూ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు...



నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, ఆగష్టు 28(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా కేంద్రంలోని మక్తల్ నియోజక వర్గం ఊట్కూర్ మండలం చిన్న పొర్ల గ్రామానికి కొన్ని అనివార్య కారణాల రీత్యా బస్సు సదుపాయం నిలిపివేశారు. కావున మళ్ళీ ప్రారంభించాలని కోరారు. ఎంపిటిసి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామం నుంచి ప్రతి రోజూ ఉదయం కాలి నడకన చేరుకొని అక్కడి నుండి, మక్తల్, నారాయణ్ పేట కు వెళ్ళే సమయానికి చేరుకోలేక పోతున్నారు. కావున మళ్ళీ ప్రారంభించాలని కోరారు.

# పాలేరులో బీఆర్ఎస్ నిట్టనిలువునా చీలేనా..?

**- సగానికి చేరిన బీఆర్ఎస్ బలం?**
**- కందాళకు టికెట్ వచ్చిన ఆనందంలో క్యాడర్**
**- మరి తుమ్మల దారెటు ..?**

కూసుమంచి, ఆగస్టు 28(తీన్మార్ న్యూస్): పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ నిట్టనిలువునా చీలిన పరిస్థితి కనిపిస్తోంది. పాలేరు నియోజకవర్గం అసలుకే కాంగ్రెస్ కి కంచుకోట. కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తే గెలుపు సునాయాసం అని అనేక సార్లు నిరూపితమైంది. 2016 వచ్చిన ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ (తెరాస) నుండి తుమ్మల నాగేశ్వరరావు బరిలో నిలిచి గెలిచే నాటికి బీఆర్ఎస్ కు పాలేరులో అంత బలంగా లేదు. ఒక మాటలో చెప్పాలంటే అసలు ఖమ్మం జిల్లాలోనే ఉనికి లేని స్థితి నుండి బలమైన పార్టీగా అవతరించింది. అయన మంత్రిగా పనిచేసిన సమయంలో పాలేరులో తుమ్మల చేసిన అభివృద్ధితో బీఆర్ఎస్ మరింత బలం పుంజుకుంది. కానీ పాలేరులో మళ్ళీ బీఆర్ఎస్ కథ మొదటికి వచ్చినట్టే కనపడుతుంది. దానికి కారణం ఇటీవల అధికార బీఆర్ఎస్ ప్రకటించిన తొలి జాబితాలో ఎమ్మెల్యే కందాళ పేరు ఖరారు కావడంతో పాలేరు పైనే ఎన్నో ఆశలు



పెట్టుకున్న మాజీ మంత్రి తుమ్మలకు అధిష్టానం షాక్ ఇచ్చినట్టు అయింది. దీంతో తుమ్మల అనుచరులు ఆగ్రహంతో ఉన్నారు. ఎప్పుడైతే తుమ్మలకు సీటును సీఎం కేసీఆర్ నిరాకరించాడో ఆయన అనుచరులు రహస్య సమావేశాలు నిర్వహించి తుమ్మలను పార్టీ మారేలా వత్తిడి తేస్తున్నట్టు తెలుస్తోంది.

**పాలేరులో బీఆర్ఎస్ కు సవాలే..**

మొన్నటి వరకు పాలేరులో కాంగ్రెస్ ను ఢీ కొట్టే బలం బీఆర్ఎస్ కు ఉంటుందనుకున్న సమయంలో పార్టీలోని వర్గాల కారణంగా బీఆర్ఎస్ బలం సగానికి తగ్గింది అనే అనుమానం కలుగుతుంది. పూర్తిగా ఒక వర్గం దూరం అవ్వడమే దీనికి కారణంగా కనపడుతుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో నష్ట నివారణ చర్యలకు బీఆర్ఎస్ పూనుకున్న అది సాధ్యమా అని ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. అయితే ఇక్కడ అధికార పార్టీ అభ్యర్థి అయిన కందాళకు ఉన్న అడ్వాంటేజ్ ఏంటంటే అయన సేవా గుణం , ప్రజలతో ఆయనకున్న సంబంధాల వల్ల కందాళ ముమ్మాటికీ బలంగానే కనిపిస్తున్నాడు. అయన బలం ఆషామాషీ వ్యవహారం కాదు. రాజకీయాల్లో తలపండిన రాజకీయ నాయకుడికి ఉన్నంత బలం పుంజుకున్నాడు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎమ్మెల్యే కందాళను తక్కువ అంచనా వేస్తే ప్రత్యర్థి ఎవరైనా మట్టి కరవాల్సిందే. నియోజకవర్గం మీదా అయన అంతలా పట్టు సాధించారు. దానికి ఆయన ఎప్పుడు ప్రజల్లో ఉండి కష్టాల్లో ఉన్న వాళ్లకు సహాయం చేయడం ప్రజల నాయకుడిగా మన్ననలను అందుకోవడమే. అందుకే ఎమ్మెల్యే కందాళ ధీమాగా పాలేరులో నిలిచేది నేనే గెలిచేది నేనే అంటారు. తనకు కుల, మత, పార్టీలకు అతీతంగా ఓటు వేసి గెలిపిస్తారనే నమ్మకం ఉంది. అలా జరిగిన ఆశ్చర్యమే లేదు.

**తుమ్మల దారెటు..?**

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుది మరో కోణం అయన ఎక్కడ ఉన్నా మొదటి ప్రయారిటీ అభివృద్దే. మొదటి నుండి పెళ్ళిలకు, ఫంక్షన్ లకు , చావులకు వెళ్లిన దాఖలాలు లేవు. కానీ ఈ మధ్య ఆయనలో మార్పు కనిపిస్తుంది. హైద్రాబాద్ నుండి ఖమ్మం వస్తున్న సందర్భంగా ఆయన అభిమానులు మొన్న తీసిన భారీ ర్యాలీలో నాయకన్ గూడెం నుండి గొల్లగూడెం వరకు జ్వరంలో కూడా రోడ్



పొడువునా కనిపించిన అందరికీ అభివాదం చేస్తూ, చేతులెత్తి నమస్కరించడం లాంటివి చూస్తే మార్పు స్పష్టంగా కనిపిస్తుంది. ఇక ఆయన పాలేరు నుండి పోటీ నిలవడం ఖాయంగానే కనిపిస్తుంది. అయితే ఏ పార్టీ నుండి పోటీకి దిగుతారు అనేది మాత్రం తెలియదు. తుమ్మలకు పాలేరులో ప్రత్యేక అనుచర గణం ఉంది. అయితే ఆయన స్వసంత్ర అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం లేదని అనుచరులు అంటున్నారు. ఒకవేళ ఇండిపెండెంట్ వస్తె ఓటమి తప్పదు అంటున్నారు. అదే కాంగ్రెస్ పార్టీలోకి వస్తె మాత్రం ఆయన గెలుపు నల్లేరుపై నడకే అంటున్నారు. అవును పాలేరు కాంగ్రెస్ పార్టీకీ పెట్టని కోట అలాంటి పార్టీలోకి తుమ్మల వస్తె అయన బలం రెటింపు అయిన ఆశ్చర్యం లేదు. అవును ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎమ్మెల్యే కందాళను ఢీ కొనడం అంటే సరైన వేదిక లేకుండా కందాళను ఓడించడం అంత సులువు కాదనీ రాజకీయ నిపుణులు అంటున్నారు. ఇద్దరు ఇప్పుడు గెలుపే లక్ష్యంగా బరిలో దిగుతున్నారు. గెలుపు ఎవరిదో మరి కొన్ని రోజుల్లో తెలియనుంది.

## అసైన్డ్ భూమిలో అనుచరుల పాగా!



అనంతపురం: కురుగుంట పరిధిలోని విలువైన అసైన్డ్ భూమిపై వైకాపా నాయకులు కన్నేశారు. ఎస్టీ కుటుంబానికి కేటాయించిన భూమిలో పాగా వేశారు. కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. హెచ్చరిక బోర్డులు పాతిన ప్రాంతంలోనే దుకాణాల సముదాయాన్ని నిర్మిస్తున్నారు. ఈ కబ్జాపర్వం ఓ ప్రజాప్రతినిధి సోదరుడి కనుసన్నల్లో జరుగుతున్నట్లు తెలుస్తోంది. అనుచరుల్ని ముందు పెట్టి విలువైన భూమిని కొట్టేయాలనే ఎత్తుగడతో ఉన్నట్లు సమాచారం. అనంతపురం నగరానికి సమీపాన కురుగుంట పరిధి సర్వే నెంబరు 129-2ఏలో 9.70 ఎకరాల భూమి ఉంది. సదరు భూమిని 1955లో ఓబులేషు అనే వ్యక్తికి అసైన్డ్ చేశారు. 129-2ఏలో 4.50 ఎకరాలు, 129-2బీలో 5.20 ఎకరాలుగా సబ్ డివిజన్ చేశారు. ఓబులేషు 1966లో అదే గ్రామానికి చెందిన ఎస్టీ కుటుంబానికి చెందిన సాకే అనంతమ్మకు 129-2బీలోని 5.20 ఎకరాలను విక్రయించారు. ఈమేరకు అప్పట్లోనే రిజిస్ట్రేషన్ జరిగింది. 1968లో సాకే అనంతమ్మ తన బంధువైన సాకే చంద్రమ్మకు అమ్మేశారు. ఉపాధి కోసం సాకే చంద్రమ్మ పిల్లలు 1990లో మహారాష్ట్ర వెళ్లారు. ఆమె మాత్రం 2006 వరకు కురుగుంటలోనే ఉన్నట్లు చెబుతున్నారు. ఈక్రమంలో ఆమె కూడా పిల్లల వద్దకు వెళ్లిపోయి 2011లో తిరిగి అనంతపురం వచ్చారు. అప్పటికే కొందరు భూమిని ఆక్రమించి ఇళ్లు నిర్మించుకోవడంతో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 2017లో సాకే చంద్రమ్మ జిల్లా కోర్టును ఆశ్రయించారు. 2021లో కోర్టు ఇంజక్షన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈనేపథ్యంలో వైకాపా నాయకులు కొందరు వాటిని పట్టించుకోకుండా సదరు భూమిలో కొత్తగా నిర్మాణాలు చేపడుతున్నారు. అడ్డుకోవడానికి వెళ్తే దాడులు చేస్తున్నారని బాధితురాలు వాపోతున్నారు. రెవెన్యూ అధికారుల వాదన మరోలా ఉంది. ఓ ఎస్టీ వ్యక్తికి ప్రభుత్వం అసైన్డ్ చేసిన భూమిని సాకే అనంతమ్మ, తర్వాత సాకే చంద్రమ్మ కొనుగోలు చేశారు. అసైన్డ్ భూములకు సంబంధించి పీవోటీ చట్టం 1977లో ప్రవేశపెట్టారు. సాకే చంద్రమ్మ సదరు భూమిని 1966లో కొన్నారు. చట్టప్రకారం కొనుగోలు చేసినట్లేనని అధికారులు అంటున్నారు. ఎస్టీ వర్గానికి చెందిన వారే కావడంతో భూమిని కేటాయించవచ్చని స్పష్టం చేస్తున్నారు. కొన్నేళ్లపాటు అనుభవంలో లేని కారణంగా సదరు భూమిని 1983లో ఎస్సీ కార్పొరేషన్‌కు కేటాయించినట్లు చెబుతున్నారు. సదరు సర్వే నెంబరులోని కొంతమందికి రుణాలు మంజూరు చేశామంటున్నారు. ఎస్సీ కార్పొరేషన్ అధికారులను వివరణ కోరగా 129-2బీలోని భూమికి సంబంధించి తమ వద్ద రికార్డులు అందుబాటులో లేవన్నారు.

## రసాయనాల్లేని ప్రయోగం

కర్నూలు: ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఈనెల 26 నుంచి ప్రయోగ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 43 ప్రభుత్వ, 113 ప్రైవేటు కళాశాలలతోపాటు ఎయిడెడ్, ఆదర్శ, కేజీబీవీ, ఏపీ రెసిడెన్షియల్, ఏపీఎస్‌డబ్ల్యూఆర్, ఒకేషనల్ జూనియర్ కళాశాలలు 112 కలిపి మొత్తం 268 ఉన్నాయి. పరీక్షల నిర్వహణకు సైన్సు విద్యార్థుల నుంచి రుసుము వసూలు చేశారు. పరీక్షల సమయం సమీపిస్తున్నా నేటికీ పరికరాలు, రసాయనాలు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు, అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు. కర్నూలు జిల్లాలో ప్రయోగ పరీక్షలు నిర్వహించేందుకుగాను ఒకేషనల్ విద్యార్థులకు 27, జనరల్ విద్యార్థులకు 87 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలతో కలిపి మొత్తం జనరల్ విభాగంలో 13,806 మంది, ఒకేషనల్‌లో 3,766 మంది విద్యార్థులు ఉన్నారు. నంద్యాల జిల్లాలో ఒకేషనల్ విద్యార్థులకు 24, జనరల్ విద్యార్థులకు 66 పరీక్ష కేంద్రాలు సిద్ధం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలతో కలిపి మొత్తం జనరల్ విభాగంలో 7,124 మంది, ఒకేషనల్‌లో 2,203 మంది విద్యార్థులు ప్రయోగ పరీక్షలకు హాజరు కానున్నారు. ప్రయోగశాల పరీక్షలకు సంబంధించి ఒక్కో విద్యార్థి నుంచి రూ. 200 వరకు రుసుము వసూలు చేశారు. ఈ మొత్తంతో అవసరమైన పరికరాలు, సామగ్రి,



రసాయనాలు కొనుగోలు చేయాల్సి ఉంది. చాలా ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో సరిపడా గదులు లేకపోవడంతో ఏర్పాట్లు అంతంత మాత్రంగానే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఉన్న పరికరాలతోనే ప్రాక్టికల్స్ నిర్వహించాలని అధ్యాపకులకు ఉన్నతాధికారుల నుంచి ఆదేశాల జారీ అయినట్లు సమాచారం. " ప్రయోగాలకు సంబంధించి రసాయనాలు సమకూర్చుకోవాలి.. అందుకు అవసరమయ్యే పరికరాలు అందుబాటులో ఉండేలా ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు బాధ్యత తీసుకోవాలని" పరీక్షల కన్వీనర్, ఆర్ఐవో గురువయ్య శెట్టి పేర్కొన్నారు.

## ఈ నెల 25 నుంచి అహోబిలం బ్రహ్మోత్సవాలు

ఆళ్లగడ్డ, : ఈ నెల 25 నుంచి నిర్వహించే అహోబిలం బ్రహ్మోత్సవాలను ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని నిర్వహిద్దామని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. ఆయన ఆళ్లగడ్డ తహసీల్దార్ కార్యాలయంలో అహోబిలం బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందుకు సాగుతామన్నారు. పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చేసేందుకు సచివాలయ సిబ్బంది పర్యవేక్షణలో ఇతర పంచాయతీల పారిశుద్ధ్య కార్మికుల సహాయం తీసుకుంటామన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను సమాయత్తం చేస్తున్నామన్నారు. అవసరమైతే నీటి ట్యాంకులను సిద్ధం చేస్తామన్నారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతుందన్నారు. నవనారసింహ క్షేత్రాల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.



అనంతరం సీఐ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎగువ అహోబిలానికి వెళ్లే మార్గంలో రద్దీ నియంత్రణకు కఠిన చర్యలు చేపడుతున్నామన్నారు. ఆలయ జీపీఏ సంపత్, ఇన్‌ఛార్జి తహసీల్దార్ రవీంద్ర ప్రసాద్, పురపాలక కమిషనర్ ఏవీ రమేష్‌బాబు పాల్గొన్నారు.


## సాగునీటి ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

ఆత్మకూరు: సాగునీటి ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆరోపించారు. ఆయన సోమశిల జలాశయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రాజెక్టుకు అవసరమైన సిబ్బందిలో ప్రస్తుతం 25 శాతం మంది మాత్రమే ఉన్నారన్నారు. దాంతో నిర్వహణ దారితప్పుతోందన్నారు. ఉన్న సిబ్బందికీ జీతాలు సరిగా ఇవ్వడం లేదన్నారు. గతంలో వరదలకు కొట్టుకుపోయిన అన్నమయ్య, పింఛ ప్రాజెక్టులకు మరమ్మతులు చేయలేదన్నారు. కేంద్రం సైతం పోలవరానికి ఒక్క రూపాయి ఇవ్వకుండా రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తోందని విమర్శించారు. తుంగభద్ర నదిపై కర్ణాటక నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు రూ. 5,300 కోట్లు కేటాయించడమే ఇందుకు నిదర్శనమన్నారు. గండికోట జలాశయంలో 25 టీఎంసీల నీరున్నా.. ఒక్క ఎకరాకూ ఇవ్వడం లేదని, గాలేరు, నగరి ప్రాజెక్టుల శిలాఫలకాలకు రంగులేశారేగానీ.. నిర్మాణ పనుల ఊసేదని ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్టుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇస్తామని



వివరించారు. ఎవరెన్ని చెప్పినా.. రాష్ట్ర రాజధాని అమరావతేనని రామకృష్ణ పునరుద్ఘాటించారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఓబులేసు, జగదీష్, హరినాథ్‌రెడ్డి, ఈశ్వరయ్య, ఆవుల శేఖర్, రామాంజనేయులు, పెంచలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, బి. వెంకటేశ్వర్లు, దుర్గాబాబు, సోమశిల ప్రాజెక్టు ఈఈ దశరథరామిరెడ్డి డీఈఈ రవీంద్రబాబు, ఏఈ రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

## దేవుడి మాన్యాలకు దిక్కెవరు..?



దుత్తలూరు:దుత్తలూరు మండలం నందిపాడులో పురాతన దేవాలయమైన రామలింగేశ్వరస్వామికి వివిధ ప్రాంతాల్లో సుమారు 70 ఎకరాలకు పైగా మాన్యం భూములున్నాయి. దేవాలయానికి విస్తారంగా భూములున్నా ధూపదీపాలు కరవయ్యాయి. గ్రామస్థులే వాటి నిర్వహణ చూసుకుంటున్నారు. ఆలయానికి భూములున్నా ఆక్రమణలో ఉన్నాయి. కొంతమంది భూములను ఆక్రమించుకుని గత కొన్నేళ్లుగా సాగుచేసుకుంటున్నారు. కలిగిరి మండలంలోని చిన్నఅన్నలూరు పంచాయతీపరిధిలోని వేణుగోపాలస్వామి ఆలయానికి 418 ఎకరాల మాన్యం భూములన్నాయి. ప్రతి ఏటా ఈ భూముల్లో కొన్నింటికి మాత్రమే వేలం నిర్వహిస్తున్నారు. చాలా భూమి అన్యాక్రాంతమవడంతో వేలం నిర్వహించడం లేదు. ఆలయానికి ఆలనా పాలన కరవైంది. అన్యాక్రాంతమైన భూములను అధికారులు పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. సీతారామపురంలోని రామలింగేశ్వరస్వామి ఆలయానికి మొత్తం 209.29 ఎకరాల భూమి ఉంది. సువమారు 50 ఎకరాల వేకు స్థానిక రైతులు సాగుచేసుకుంటున్నారు. వాటికి ఎలాంటి కౌలు చెల్లించడంలేదు. వందల ఎకరాల్లో భూములన్నా దాతలు, భక్తుల సహకారంతో ధూపదీపాలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దాతలు ముందుకొచ్చి ప్రస్తుతం ఆలయానికి అభివృద్ధి పనులు చేపట్టారు. పరిస్థితి పైన పేర్కొన్న దేవాలయాల్లోనే కాదు... జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల నెలకొంది. ప్రజలు కష్టాల్లో ఉన్నపుడు ప్రతి ఒక్కరికీ గుర్తుకొచ్చేది దేవదేవుడే. మన సమస్యలను తీర్చాలని కోరుతూ ఆలయాలకు వెళతాం. కాసేపు స్వామి ముందు కూర్చొని సమస్యలు పరిష్కరించాలని రెండు చేతులెత్తి వేడుకుంటారు. ఐతే ఆ దేవుడి కష్టాలను మాత్రం ఎవరూ చూడటం లేదు. అన్యాక్రాంతమైన భూములను అధికారులు పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. సీతారామపురంలోని రామలింగేశ్వరస్వామి ఆలయానికి మొత్తం 209.29 ఎకరాల భూమి ఉంది. సుమారు 50 ఎకరాల మేకు స్థానిక రైతులు సాగుచేసుకుంటున్నారు. వాటికి ఎలాంటి కౌలు చెల్లించడంలేదు. వందల ఎకరాల్లో భూములన్నా దాతలు, భక్తుల సహకారంతో ధూపదీపాలు నిర్వహించాల్సిన జిల్లాలో పురాతన, గతంలో ప్రసిద్ధిగాంచిన దేవాలయాలు వెయ్యికి పైగానే ఉన్నాయి. ప్రతి మండలంలో ఆలయాలకు సంబంధించిన వందల ఎకరాల భూములున్నాయి. కొన్ని ప్రాంతాల్లో అత్యంత విలువైనవి ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. గతంలో వాటి పరిధిలో ఉన్న వందలాది ఎకరాలకు వేలం నిర్వహించి వచ్చిన నగదులో అభివృద్ధి చేయడంతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించే వారు. కానీ నేడు చూద్దామన్నా ఆ పరిస్థితి కనిపించడంలేదు. దాతలు ముందుకొచ్చి అభివృద్ధి పనులు, వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గతంలో ఆలయ భూములను పోటీలు పడి వేలంలో గ్రామస్థులు దక్కించుకునేవారు. రానురాను భూముల విషయం ఇటు అధికారులు అటు గ్రామస్థులు పట్టించుకోకపోవడంతో అనేక మండలాల్లో భూములు అన్యాక్రాంతమయ్యాయి. దుత్తలూరు, కలిగిరి తదితర మండలాల్లో ఆక్రమించుకొని, కౌలు చెల్లించకుండానే సాగు చేసుకుంటున్నారు. నిబంధనల ప్రకారం వేలం ర్వహిస్తే భారీగా ఆదాయం వచ్చే అవకాశమున్నా అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఆలయ భూములు ఆక్రమణలకు గురవుతున్నా చోద్యం చూస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

## పంటకు నీరందించేందుకు ప్రయాస



కన్నాయిగూడెం: మండలంలోని చిట్యాలలో రైతులు తమ వరిపంటకు నీరందించడానికి అవస్థలు పడుతున్నారు. నీటి వసతి లేకపోవడంతో రోడ్డు పక్కన నిలిచిన నీటిని డీజిల్ ఇంజిన్‌లతో తరలిస్తూ వ్యయ ప్రయాసలు పడుతున్నారు. సదరు ప్రాంతంలో మోటార్లు పెట్టడానికి వీలు లేకపోవడంతో తమ ఎడ్ల బండ్లను నిలబెట్టి వాటిపై మోటార్లను అమర్చి సాగు నీటిని తరలించుకుంటున్నారు. పంటను రక్షించుకోవడానికి ప్రయాస తప్పడం లేదంటున్నారు. రామప్ప తూర్పు దారిపై అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. మూడు నెలల క్రితం సరస్సు మత్తడి ప్రవాహ ఉద్ధృతికి తెగిపోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం నీటి ప్రవాహం కాస్త తగ్గింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాత్కాలిక మరమ్మతులు చేస్తే కార్తికమాసం సందర్భంగా వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండనుంది. తూర్పు రోడ్డు నుంచి (వాస్తు రోడ్డుపై) వచ్చి పూజలు నిర్వహించుకుంటామని భక్తులు కోరుతున్నారు. కన్నాయిగూడెం మండలంలో పూర్తి గిరిజన ఆవాస గ్రామమైన కంతనపల్లిలో రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. నియంత్రికను పక్కకు జరపాలని పంచాయతీ తరపున ఎన్పీడీసీఎల్ ఉన్నతాధికారులకు లేఖ రాశారు.

## ఉపాధి కొరవడి.. వలసల ఒరవడి



కుప్పం :ఉన్నత విద్యావంతులకూ తప్పలేదుఅందుబాటులో ఉన్నత విద్య అవకాశాలను సద్వినియోగం చేసుకున్న యువత డిగ్రీ, పీజీ విద్యార్హత సాధించినా అందుబాటులో ఉద్యోగ అవకాశాల లేవు. ప్రైవేటు రంగంలోనూ ఉపాధి లేనందున పొరుగు రాష్ట్రాలకు వలస పోవాల్సిందే. కుప్పం, పలమనేరు, పుంగనూరు ప్రాంతాల నుంచి వేలాది మంది పట్టభద్రులు బెంగుళూరులో వలస బతుకులు సాగిస్తున్నారు. కాల్‌సెంటర్లు, ట్రాన్స్‌పోర్ట్, మెడికల్ షాపులు, షాపింగ్ మాల్ తదితర చోట్ల ఉద్యోగాలతో జీవనాలు సాగిస్తున్నారు. వారు చేస్తున్న ఉద్యోగాలకు మించిన విద్యార్హతలు ఉన్నా విధిలేని పరిస్థితుల్లో గిట్టుబాటు కాని జీతాలతో జీవితాలను నెట్టుకొస్తున్నారు. నిరుపేద కూలీలు, నైపుణ్యత కలిగిన కార్మికులు వలస బతుకులను దుర్భర పరిస్థితుల నడుమ సాగిస్తున్నారు. స్వగ్రామాల్లో కనీసం కూలీ పనులు కూడా లభించని స్థితిలో మహానగరాలకు వలస పోయి అష్టకష్టాలు పడుతున్నారు. రోడ్లు, డ్రైనేజీలు, లేఔట్‌లలో మట్టి పనులతో పాటు భవన నిర్మాణాల్లో కష్టపడుతున్న వేలాది మంది.. అక్కడ గుడారాలు, ఖాళీ భవనాల నీడన నివాసాలతో బతుకులు సాగిస్తున్నారు. సాధారణ ఇంటి అద్దె కూడా రూ.10 వేలకు పైబడి ఉన్నందున చాలా వరకు రేకుల షెడ్లు, ప్లైఓవర్ల కింద తాత్కాలిక గుడారాల నీడన ఉండాల్సిన దుస్థితిని ఎదుర్కొంటున్నారు. కుప్పం, పలమనేరు, పుంగనూరు నియోజకవర్గాల్లోని మండలాల పరిధి నుంచి వేలాది కుటుంబాలు వలస బతుకులు సాగిస్తున్నాయి. ప్రత్యేకించి కుప్పం, శాంతిపురం, రామకుప్పం, గుడుపల్లెతోపాటు పలమనేరు పరిధి బైరెడ్డిపల్లె, వి.కోట మండలాల నుంచి అత్యధిక సంఖ్యలో యువత, కార్మికులు కన్నడ రాజధాని నగరంలో వలస జీవనాలకు అలవాటుపడ్డారు.

### ఉదయాన్నే ఇవి కలిపిన నీటిని తాగితే..

# గుండె జబ్బులకు చెక్ పెట్టినట్లే.!



ఆరోగ్యవంతమైన జీవితానికి ఆయుర్వేదం మంచి ఎంపికగా పరిగణిస్తుంటారు. ఆయుర్వేదంలో ఇటువంటి అనేక ఔషధాలు ఎన్నో ప్రస్తావించారు. వీటిని ఉపయోగించడం వలన అనేక రకాల తీవ్రమైన వ్యాధుల ప్రమాదం నుంచి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడతాయి. మీ దినచర్యలో ఆయుర్వేదాన్ని చేర్చుకోవడం వల్ల మంచి ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు అంటున్నారు. వేగంగా పెరుగుతున్న మధుమేహం, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో కొన్ని ఇంటి చిట్కాలు ఎంతో ప్రభావవంతంగా ఉన్నాయని అధ్యయనాలలో తేలింది. ఇందులో ముఖ్యంగా మెంతులు కూడా దివ్య ఔషధంలా పనిచేస్తాయని నిపుణులు అంటున్నారు. ఇది అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. ముఖ్యంగా మెంతికూర నీటిని తీసుకోవడం అలవాటు చేసుకుంటే, దాని నుంచి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మీరు ఉదయాన్నే తినే ఆహారం శరీరంపై అనేక ప్రభావాలను చూపుతుంది. ఎందుకంటే ఈ సమయంలో జీర్ణక్రియ, జీవక్రియ రేటు మెరుగ్గా ఉంటుంది. బరువు తగ్గడం నుంచి మధుమేహం, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడం వరకు, మెంతి నీటిని తీసుకోవడం వలన మీరు ప్రయోజనాలను పొందవచ్చు. ఇది కాకుండా, మెంతులు అనేక రకాల విటమిన్లు, ఖనిజాలను కలిగి ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అధిక బరువు సమస్యతో ఇబ్బంది పడుతుంటే, అందులో మెంతికూర నీటిని తీసుకోవడం వల్ల మీకు ప్రయోజనాలు లభిస్తాయి. మెంతి నీటి వినియోగం జీర్ణక్రియను ప్రోత్సహించడంలో, జీవక్రియను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. ఇది బరువు తగ్గడంలో ప్రయోజనం పొందవచ్చని తెలుస్తోంది. మెంతికూరలో సహజంగా ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మీ ఆకలి, కేలరీలను నియంత్రించ డంలోసహాయపడుతుంది. మెంతులు తీసుకోవడం వల్ల కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. పొట్ట కొవ్వును తగ్గించడంలో సహాయపడు తుంది. ఇది బరువు తగ్గడానికి గొప్ప మార్గంగా ఉంటుంది. మెంతి గింజలు మధుమేహం నిర్వహణ, నివారణకు అద్భుతంగా పనిచేస్తుంది. ఇది ఇన్సులిన్ చర్య, సున్నితత్వాన్ని పెంచడంలో సహాయపడటం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో మీకు సహాయపడుతుంది. మెంతి నీరు తీసుకోవడం అలవాటు కార్బోహైడ్రేట్లు, చక్కెర శోషణను నియంత్రిస్తుంది. మధుమేహం ఉన్నవారిలో చక్కెర స్థాయిలు పెరగకుండా చేస్తుంది. మెంతి గింజలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ఉపయోగకరంగా పరిగణిస్తుంటారు.

# అందరికీ 'ఆ' అవగాహన



ఆమె ఒకపక్క ఆకాశపు హద్దులు చెరిపేస్తూ అంతరిక్షంలోకి అడుగులు వేస్తోంది.. మరోపక్క ముట్టుగుడిసెల మురికిలో గడ్డలు కట్టిన రక్తపు మడుగుల మధ్య దుర్గంధపు చీకటిలో జీవిస్తోంది. ఇంత వ్యత్యాసం ఎందుకు? 'తినడం, తాగడం, విసర్జించడం మాదిరి సాధారణ జీవక్రియల్లో భాగంగా రుతుక్రమాన్ని పరిగణించకపోవడమే దీనికంతటికీ మూలకారణమం'టున్నారు కంఠమనేని హేమ. ప్రవాసాంధ్రులైన హేమ అమెరికా సెయింట్ జోన్స్ ఫ్లోరిడాలోని 'పీపుల్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఎడ్యుకేషన్ (ప్యూర్)' సంస్థకు చీఫ్ ప్రోగ్రాం అధికారిగా వ్యవహరిస్తున్నారు. సంస్థ తరపున రుతుక్రమ అవగాహన కార్యక్రమం 'ప్యూరెథాన్'ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించేందుకు ప్యూర్ ప్రతినిధిగా ఆమె విజయవాడకు వచ్చారు. అక్టోబరు 8న 2కె, 5కె పరుగు, నడక ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తిచేశారు. ఆ సందర్భంగా ఆమె జీవనతో అనేక విషయాలు ముచ్చటించారు. హేమ కంఠమనేని స్వస్థలం జగ్గయ్యపేట. తల్లి కోటేశ్వరి, తండ్రి సుధాకర్. జగ్గయ్యపేట ప్రభుత్వ పాఠశాలలోనే హేమ చదువుకున్నారు. వివాహానంతరం యుఎస్‌లో స్థిరపడ్డ హేమ అనేక సేవాకార్యక్రమాలు చేయడంలో ముందుంటారు. ఆమె సేవలకు గుర్తింపుగా గతంలో రెండు సార్లు ప్రెసిడెంట్ గోల్డ్ అవార్డులు, ప్రెసిడెంట్ లైఫ్ టైమ్ అవార్డు, అభీష్టి సేవా పురస్కారం అందుకున్నారు. 'కౌమార దశ నుంచి మెనోపాజ్ వచ్చేవరకు ప్రతి మహిళా రుతుక్రమాన్ని అనుభవించాల్సిందే. ఆమె శారీరక, మానసిక స్థితితో పనిలేకుండా జరిగే జీవక్రియ ఇది. దురదృష్టం ఏమిటంటే నిరక్షరాస్యుల్లోనే కాక విద్యావంతుల్లో కూడా దీనిపై సరైన అవగాహన ఉండడం లేదు. ఆ ప్రక్రియ చాలా అవమానకరంగా భావిస్తారు. పీరియడ్‌లో ఉన్నామని చెప్పడానికి సిగ్గుపడతారు. తలనొప్పి, కడుపునొప్పి, నీరసమంటూ రకరకాల కారణాలు చెబుతారు కాని రుతుక్రమంలో ఉన్నామని ఎవరూ బయటికి చెప్పరు. రుతుక్రమాన్ని గౌరవప్రదమైన ప్రక్రియగా ప్రతి ఒక్కరూ గుర్తించాలి. పరిశుభ్రత పాటించాలి. స్త్రీ, పురుషులిద్దరికీ దీనిపై అవగాహన కల్పించాలన్నదే మా లక్ష్యం' అంటున్నారు హేమ. రుతుక్రమ ఉత్పత్తులు, పరిశుభ్రత సౌకర్యాలు, వ్యర్థాల నిర్వహణ, విద్య అందుబాటులో లేక పోవడమే పీరియడ్ పేదరికం. మనదేశంలోనే కాదు, ప్రపంచదేశాల్లో చాలాచోట్ల పీరియడ్ సమయంలో బాలికలు పాఠశాలలకు వెళ్లడం లేదు. సరైన వసతులు లేకపోవడం, స్నేహితుల ముందు చిన్నబుచ్చుకోవల్సివ స్తుందన్న భయం వల్ల స్కూళ్లకు వెళ్లడం లేదని మాతో చాలామంది పిల్లలు చెప్పారు. బాలికల విద్యాహక్కుపై రుతుక్రమం ప్రభావం చూపకూడదనేది మా 'ప్యూరెథాన్' లక్ష్యం. పరిశుభ్రత ఉత్పత్తులను సులభంగా ఉపయోగించడం, కౌమార దశ నుంచి యుక్తవయసుకు మారే క్రమంలో శరీరంలో జరిగే మార్పులను అర్థం చేసుకోవడం వంటి విషయాలపై ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి సెషన్లు నిర్వహిస్తాం. అబ్బాయిలను కూడా అందులో భాగస్వామ్యం చేస్తాం.

అంటు, ముట్టు అంటూ లేనిపోని అపోహలు, భయాలకు గురిచేసే పరిస్థితులను ఈ సెషన్లు సాధారణ స్థితికి తీసుకువస్తాయ నడంలో సందేహం లేదు. పాఠశాలల్లో శానిటరీ న్యాప్కిన్లు పంచిపెట్టేటప్పుడు తీసుకోవడానికి ఎవరూ ముందుకు వచ్చేవారు కాదు. ఎన్నో విషయాలు మాట్లాడిన తరువాతే ఒక్కొక్కరిగా నోరుమెదిపేవారు. బాలికలకు, బాలురకు విడివిడిగా సెషన్లు నిర్వహించేవాళ్లం. పరిశుభ్రత గురించి అమ్మాయిలతో మాట్లాడితే.. ఆ సమయంలో ఆడపిల్లలను అర్థం చేసుకోవడం, గేలి చేయకుండా, చిన్నబుచ్చకుండా వారికి అండగా నిలబడాలని అబ్బాయిలతో చెప్పేవాళ్లం. ఇప్పటికీ అనేకచోట్ల రుతుక్రమంలో ఉన్న పిల్లలు బూడిద, ప్లాస్టిక్ కవర్లు, పాతబట్టలు వంటి హానికర ఉపకరణాలు వాడుతున్నారు. కేవలం మధ్యాహ్నభోజనం దొరుకుతుందన్న కారణంగానే పేదరిక కుటుంబాల పిల్లలు స్కూళ్లకు వస్తున్నారు. ఇక వాళ్లు ఖరీదుతో కూడుకున్న శానిటరీ ప్యాడ్లను ఎలా వాడుకుంటారు? ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకువచ్చినా ఎన్ని రోజులు? ఎంతమందికి ఇవ్వగలరు? అందుకే ఎవరికి వారే స్వచ్ఛందంగా పరిశుభ్రత పాటించాలి. నొప్పి నుంచి ఉపశమనం పొందేలా కొన్ని వ్యాయామాలు చేయాలి. ఇప్పటివరకు 'ప్యూర్' తరపున 'ప్యూర్ ఫెమ్' ద్వారా రుతుక్రమ పరిశుభ్రతపై 800 వర్క్‌షాపులు నిర్వహించాం. వందకు పైగా సెషన్లు సిద్ధం చేసి ఉంచాం. 'ప్యూరెథాన్' అందులో భాగమే. అయితే ఈ తరహా 'మారథాన్' ప్రోగ్రాం మాత్రం ఇదే మొదటిది. మా బృందం ప్రపంచ వ్యాప్తంగా 3,50,000 కిలోమీటర్లు ప్రయాణించి మారుమూల ప్రాంతాల్లో ఉన్న బాలికలను కలిసింది. 4 లక్షలకు పైగా బాలికలకు రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కల్పించింది. 10 లక్షల ప్యాడ్‌లను పంపిణీచేసింది. రుతుక్రమ అవగాహన కార్యక్రమాలు చేపట్టడంలో మరిన్ని సంస్థలు, వ్యక్తులు ముందుకురావాలి. ఏ ఒక్కరి వల్ల ఈ సమస్య పరిష్కారం అవ్వదు. సాధారణంగా కనిపిస్తున్నప్పటికీ దీని పర్యావసనాలు చాలా జఠిలంగా ఉంటాయి. అవగాహనతోనే దీన్ని సాధించాలి. ఒక్కరో.. ఇద్దరో.. పరిశుభ్రత పాటించడం అవగాహన కలిగివుండడం కాదు.. సమాజం మొత్తం దీనిపై స్పందించాలి. ఇండియాలో 'ప్యూరెథాన్' నిర్వహించేందుకు వచ్చినప్పుడు నేను ఏపి ఎంచుకున్నాను. హైద్రాబాద్‌లో కూడా ఈ కార్యక్రమం నిర్వహించారు. అక్కడ చాలామంది ప్రముఖులు దీనిపై మాట్లాడారు. ప్రచారం చేశారు. కాని ఇక్కడ పరిస్థితి భిన్నంగా ఉంది. మూలాల నుంచి స్పందన లేదు. తరుణీతరంగాలు వంటి మహిళా సంఘాలు, కొన్ని స్వచ్ఛంద సంస్థలు మాతో కలిసివచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇది ఇక్కడితో ఆగిపోకూడదు. నిరంతర ప్రక్రియలా సాగాలి.

2016లో శైలా తాళ్లూరి నేతృత్వంలో 'ప్యూర్' సంస్థ నెలకొల్పబడింది. దీపా కమలాకర, అర్చనా పురాణీ, హేమ కంఠమనేని ప్రధాన బాధ్యులుగా నిర్వహిస్తున్న ఈ సంస్థలో 50 మంది డైరెక్టర్లు, వెయ్యిమందికి పైగా వివిధ కేటగిరీలో 'ప్యూర్' సేవలను ప్రపంచవ్యాప్తంగా అమలుచేస్తున్నారు. పేదరికంలో ఉన్న పిల్లలకు విద్య అందించడం, పుస్తకాలు, పెన్సిళ్లు, భోజనం,

బట్టలు, స్కూళ్లకు మౌలిక వసతులు కల్పించడం, శానిటరీ ప్యాడ్ల పంపిణీ, అవగాహన కార్యక్రమాలు, గిరిజన మహిళలతో శానిటరీ ప్యాడ్ల తయారీ కేంద్రాల నిర్వహణ వంటి అనేక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. సంస్థ నిర్వాహకుల్లో ఒకరు ఇద్దరు మినహాయించి మిగిలిన డైరెక్టర్లందరూ ఐటి రంగంలో ఉన్నతస్థాయి ఉద్యోగులే. ఎక్కువ పనిగంటలు, విపరీతమైన పని ఒత్తిడి ఉన్నా సమాజానికి తమవంతుగా ఏదైనా చేయాలన్న లక్ష్యంతో గత ఆరేళ్లుగా కరేబియన్ ఐలాండ్స్‌లో బాబిడోస్ వంటి ప్రాంతాలు, ఆఫ్రికా, కెన్యా, యుగాండో, నేపాల్, ఇండియా, అమెరికాలో 'ప్యూర్' కార్యకలాపాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

## రాత్రుళ్లు ఇలా చేయొద్దు..


మనిషికి నిద్ర చాలా అవసరం. మనిషి ఏ రోగాలు లేకుండా జీవించాలంటే నిద్ర కూడా ఉండాల్సిందే. సరిగా నిద్ర లేని వారికి రోగాలు చుట్టుముట్టే అవకాశాలే ఎక్కువ. దీంతో నిద్రను నిర్లక్ష్యం చేయకూడదు. రాత్రుళ్లు మేల్కొని ఉంటూ నిద్ర పోకపోతే దాని ప్రభావం ఆరోగ్యం మీదే పడుతుంది. వేళకు తిండి, నిద్ర లేకపోతే జీవనం సాఫీగా సాగదు. నిద్ర లేని వారిని వ్యాధులు దరిచేరడం ఖాయమే. దీంతో నిద్రను ఎప్పుడు కూడా అశ్రద్ధ చేయకూడదు. మనిషి జీవితమే సగం నిద్రలో గడిచిపోతోంది. ఈ నేపథ్యంలో నిద్రకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించి రాత్రుళ్లు త్వరగా పడుకుని త్వరగా లేస్తేనే ఆరోగ్యంగా ఉంటాం. నిద్ర పోయే సమయంలో తింటూ తినే సమయంలో నిద్ర పోతే ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతి మనిషి సగటును 7-8 గంటలు నిద్ర పోవాల్సిందే. లేదంటే వ్యాధులు దరిచేరే ప్రమాదం పొంచి ఉంటుంది. రాత్రుళ్లు సరిగా నిద్ర పోకుండా తెల్లవార్లు మేల్కొని ఉండటం వల్ల రోగ నిరోధక వ్యవస్థ దెబ్బ తింటే మనుగడ కష్టమవుతుంది. అందుకే నిద్ర పోవడానికి కేటాయించిన సమయంలో నిద్రకు ప్రాధాన్యం ఇవ్వాలే కానీ విరుద్ధంగా ప్రవర్తిస్తే మనకు ఇబ్బందులు తప్పవు. మనిషి జీవితం సగం నిద్రలోనే గడిచిపోతుందనడంలో అతిశయోక్తి లేదు. నిద్రకు మన పూర్వీకులు అంత ప్రాధాన్యం ఇవ్వడంతోనే వారికి ఎలాంటి రోగాలు లేకుండా జీవించారని తెలుస్తోంది. సరైన నిద్ర లేకపోతే మధుమేహం, రక్తపోటు, గుండెపోటు వంటి జబ్బులు వచ్చే అవకాశం ఉంది. అన్ని జబ్బులకు నిద్ర పరిష్కారమని వైద్య నిపుణులు చెబుతున్నారు. నిద్రను అలక్ష్యం చేయకుండా సరైన సమయంలో నిద్ర పోతే ఇబ్బందులు ఉండవని సూచిస్తున్నారు. తిండి ఎంత బలమో నిద్ర కూడా అంతే ముఖ్యమని తెలిసిందే. ప్రస్తుత కాలంలో యువత తెల్లవార్లు మేల్కొని ఉంటూ పొద్దంతా నిద్రపోతూ బద్ధకస్తులుగా మారుతున్నారు.

దీంతో రోగాలకు దగ్గరవుతున్నారు. ఆధునికత పేరుతో అనర్థాలు కొనితెచ్చుకుంటు న్నారు. స్మార్ట్ ఫోన్లు వచ్చాక కూడా కాలక్షేపం చేస్తున్నారు. రాత్రుళ్లు నిద్ర పోకుండా జబ్బులు కొనితెచ్చుకుంటు న్నారు. ఫలితంగా వృద్ధాప్య ఛాయలు అలుముకుంటాయి. కంటి జబ్బులు వచ్చే ప్రమాదం ఉంటుంది. నిద్ర లేకపోతే బరువు పెరగడం, కొవ్వు ఎక్కువ అయ్యే సూచనలు కూడా ఎక్కువే. ఎప్పుడు చేసే పని అప్పుడు చేస్తేనే బాగుంటుంది.

# భారత ఖ్యాతిని చాటిన అబ్దుల్ కలామ్..

అబ్దుల్ కలామ్.. ఈ పేరు తెలియని భారతీయుడు ఉండడంటే ఆశ్చర్యం లేదు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు ఆయన. ఓ మధ్య తరగతి కుటుంబంలో జన్మించి.. నిరంతర శ్రమతో ఉన్నత శిఖరాలు అధిరోహించిన ఆయన జీవిత ప్రస్థానం నిజంగా అద్భుతం. దేశం కోసం పెళ్లి చేసుకోకుండా బ్రహ్మచారిగా ఉండిపోయిన ఆయన జీవితం ఆదర్శం. అనితర సాధ్యమైన విజయాలను తన ఖాతాలో వేసుకోవడం గొప్పతనం. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి సేవలందించిన కలాం. హార్ట్ స్టంట్ రూపొందించడం లోనూ పాత్ర పోషించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం. భారతదేశంలో ఉన్న అతికొద్దిమంది గొప్ప శాస్త్రవేత్తల్లో ఏపీజే అబ్దుల్ కలాం ఒకరు. ఆయన జయంతి ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకుంటారు. అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం లో ఒక ముస్లిం కుటుంబంలో 1931 అక్టోబర్ 15న జన్మించాడు. తండ్రి పేరు జైనలబుద్దిన్ మరాకాయర్, తల్లి పేరు అషియమ్మా జైనబుల్బుద్దీన్. అబ్దుల్ కలాం పూర్తి పేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం ఆర్థికంగా వెనుకబడిన, కుటుంబానికి సహాయం చేయడానికి చిన్న వయసు లోనే న్యూస్ పేపర్లు వేసేవాడు. రామేశ్వరానికి కొద్ది దూరంలో ఉన్న రామనాథపురంలో స్కెచ్ మెట్రిక్యులేషన్ స్కూల్లో పదో తరగతి వరకు చదువు కున్నాడు. చదువు అంత అంత మాత్రమే అయినప్పటికీ నేర్చుకోవాలనే తపన ఎక్కువగా ఉండేది. స్కూల్లోనే ఉపాధ్యాయుడు ఒకసారి సముద్రపు ఒడ్డుకు తీసుకువెళ్లి పక్షి ఎలా ఎగురుతుందో చూపించాడు. అప్పటి నుండి కలాం కూడా పక్షిలా ఎగరాలను కున్నాడట. ఎలాగైనా పైలెట్ కావాలని అనుకున్నాడు. తరువాత తిరుచ్చిలో సెయింట్ జోసెఫ్ కళాశాలలో డిగ్రీ పట్టా పొందాడు. కలాం తన చిన్ననాటి కోరిక నిజం చేసు కోవడానికి మద్రాసులోని ఎన్ఐటీల్లో చేరాడు. ఐతే ఇన్స్టిట్యూట్ లో చేరాలంటే వెయ్యి రూపాయలు ఫీజు కట్టాల్సి వచ్చింది. కానీ ఆయన తండ్రి దగ్గర లేనపుడు కలాం అక్క తన రెండు గాజులు అమ్మి ఫీజ్ కట్టింది. ఎలాగైనా బాగా చదివించాలని ఉన్నతమైన స్థానంలో చూడాలని తన కుటుంబ సభ్యులు పడుతున్న కష్టాన్ని తన మీద వాళ్లకు నమ్మకాన్ని చూసి చలించి పోయాడు. చివరకు స్కాలర్షిప్ సహాయంతో ఎం ఐ టి లో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పూర్తి చేయగా, అందులో నాటికల్ ప్రవేశ పరీక్షల్లో 8 ఉద్యోగాలు ఉంటే తనకు 9వ స్థానం రావడంతో తృటిలో పైలెట్ అయ్యే అవకాశాన్ని కోల్పోయాడు. కలాం తన చిన్ననాటి కల చేజారి పోయింది. 1960 కలాం డీఆర్డీఓలో ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ లో శాస్త్రవేత్తగా చేరారు. అక్కడ భారత సైన్యం కోసం ఒక ఓవర్ క్రాఫ్ట్ డెవలప్ చేయడం ఆయన పని. కొన్ని రోజులకి ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ నుండి కలాం కి ఇంటర్వ్యూకు రమ్మని పిలుపు వచ్చింది. ఇప్పుడు దీనినే ఇస్రోగా పిలుస్తున్నారు. ప్రొఫెసర్ విక్రం సారాభాయ్ ఇంటర్వ్యూ చేశారు. అలా కలాం రాకెట్ ఇంజినీరుగా సెలక్ట్ అయ్యారు. విక్రం సారాభాయ్, కలాం కలిసి ఇస్రో ను ఎంతగానో అభివృద్ధి చేశారు. 1962లో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోలో చేరి, ఇతర శాస్త్రవేత్తలతో కలసి అనేక కృత్రిమ ఉపగ్రహాలను విజయ వంతంగా ప్రయోగించారు. రోహిణి ఉపగ్రహాన్ని జూలై 1980లో విజయవంతంగా భూమి సమీప కక్ష్యలోకి వదిలిన భారత దేశపు తొలి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనంని అభివృద్ధి చేయడంలో ప్రాజెక్టు డైరెక్టరుగా ఆయన కృషి ఎంతో ఉంది. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి అబ్దుల్ కలాం. క్రమంలో ఆరు నెలలపాటు రాకెట్ లాంచింగ్ టెక్నిక్ మీద ట్రైనింగ్ కోసం అమెరికాలోని "నాసా" వెళ్లే అవకాశం దక్కింది. భారత్ నుండి అంతరిక్షంలోకి శాటిలైట్ పంపాలనేది ప్రొఫెసర్ సారాభాయ్ కోరిక. శిక్షణ పూర్తి అయిన తర్వాత కలాం... సారాభాయ్ మరియు సతీష్ సహకారంతో "రోహిణి" అనే శాటిలైట్ ని అంతరిక్షంలోకి పంపడానికి ఎస్ఎల్వి-3 అనే రాకెట్ ని అభివృద్ధి చేశారు. దేశంలోని ప్రజలందరికీ ఎస్ఎల్వి-3 మీదే కళ్ళు ఉన్నాయి. కలాంతో పాటుగా అక్కడ ఉన్న ఎంతోమంది కష్టపడి నిర్మించిన 22 మీటర్ల పొడవైన ఎస్ఎల్వి-3 లాంచ్ అయింది. 315 సెకండ్ తర్వాత సెకండ్ స్టేజ్ పేలిపోయి సముద్రంలో కుప్పకూలి పోయింది. కలాంకు ఏదో తెలియని ఆవేదన. దేశ ప్రజల అందరి కళ్లు ఆవిరై పోయాయి. మళ్ళీ తిరిగి 1980 2 వ ఎస్ఎల్వి-3 రెడీ చేశారు. మొదటి దాని లాగానే ఇది కూడా ఫెయిల్ అవుతుందని వ్యాఖ్యానించారు. 18 జూలై 1980 లో ఎస్ఎల్వి-3 రోహిణి విజయ వంతంగా ప్రవేశ పెట్టింది..అంతరిక్షం లోకి శాటిలైట్ ని పంపగలిగే కెపాసిటీ ఉన్న దేశాల లిస్టులో భారతదేశం కూడా చేరింది. భారత అంతరిక్ష ప్రయోగాలు పునాదులు పడ్డాయి. ఆ నాటి ప్రధానమంత్రి గాంధీ ఫోన్ చేసి ప్రత్యేకంగా అభినందించారు. ఆ తర్వాతి సంవత్సరం 1981లో కలాంకు పద్మభూషణ్ అవార్డు దక్కింది. ఆ తరవాత మన ఆర్మీ కోసం అగ్ని, పృథ్వి, నాగ్, ఆకాశ్ త్రిశూల్ వంటి శక్తివంతమైన మిస్సైల్ లు తయారు చేసి మన దేశాన్ని ఎవరి మీద ఆధారపడని ఒక శక్తివంతమైన దేశంగా మార్చారు. అందుకే కలాంను మిసైల్ మాన్ అంటారు. ఆయన నాయకత్వంలో ఇస్రో ఎంతో అభివృద్ధి చెందింది. 1982లో, ఆయన డీఆర్డీవో డైరక్టరుగా తిరిగి బాధ్యతలు చేపట్టి గైడెడ్ మిస్సైల్స్‌పై దృష్టి కేంద్రీకరించారు. అగ్ని, పృథ్వి, క్షిపణి మిస్సైళ్ళ అభివృద్ధి చేసి ప్రయోగించడంలో కీలక పాత్ర పోషించారు. అంటే దేశానికి తొలి మిస్సైల్‌ను అందించిన ఘనత ఆయనదే. అందుకే ఆయనకు "మిస్సైల్ మాన్" అనే పేరు కూడా వచ్చింది. ఆ తర్వాత జూలై 1992లో దేశ రక్షణ మంత్రికి సాంకేతిక సలహాదారుగా నియమితులయ్యారు. అలాగే, భారత ప్రభుత్వానికి ప్రధాన సాంకేతిక సలహాదారుగా కేబినెట్ హోదాలో కొనసాగారు. అబ్దుల్ కలాం కృషి ఫలితంగా 1998లో పోఖ్రాన్-II అణుపరీక్షలు విజయ వంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ అణు పరీక్షతో భారతదేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగ స్వామిగా ఆయన్ను "మిస్సైల్ మాన్" అని పిలుస్తారు. 1898లో వాజ్ పేయి ప్రధానమంత్రి సమయంలో అమెరికన్ శాటిలైట్స్ కి దొరకకుండా "పోక్రాన్" అనే ప్రదేశంలో "ఆపరేషన్ శక్తి" అనే పేరుతో విజయవంతంగా న్యూక్లియర్ టెస్ట్ చేయడంలో కలాం పాత్ర ఎంతగానో వుంది. గత ఎన్డీయే ప్రభుత్వ హయాంలో వాజ్‌పేయి ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో అంటే 2002 జూలై 18వ తేదీన భారత రాష్ట్రపతిగా ఎన్నిక కాగా, జూలై 25న రాష్ట్రపతి భవన్‌లో అడుగు పెట్టారు. ఆయనకు నాటి ఎన్డీయే మిత్రపక్షాలతో పాటు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ఇవ్వడంతో 90 శాతానికి పైగా ఓట్ల మెజార్టీతో రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. అబ్దుల్‌కలాంమన దేశానికి ఏ రాజకీయ అనుభవం లేకుండా పదకొండవ రాష్ట్రపతిగా ఎన్నికైన జ్ఞాని. కలాం సమయంలో ఎక్కవ మందిని కలుసుకున్న రాష్ట్రపతిగా,పీపుల్స్ ప్రెసిడెంట్ అని అంటారు. అబ్దుల్ కలాం గారు పెళ్లి చేసుకోలేదు. అంతేకాదు, వైద్య రంగంలో పోలియో బాధితుల కోసం, తేలికపాటి పరికరాల రూపకల్పన చేయడానికి ఎంతో కృషి చేశారు. భారత ప్రభుత్వం "భారతరత్న" "పద్మవిభూషణ్", "పద్మభూషణ్" పురస్కారాలతో గౌరవించింది. అబ్దుల్ కలాం పూర్తిగా శాకాహారి. మధ్యపాన వ్యతిరేకి. బ్రహ్మచారి. మత ఘర్షణలను నిరసించే శాంతి కాముకుడిగా పేరు గడించారు. ఈయన వింగ్స్ ఆఫ్ ఫైర్, సైంటిస్ట్ టు ప్రెసిడెంట్ వంటి అనేక పుస్తకాలను రచించారు. సాయంత్రం షిల్లాంగ్‌లోని ఏఐఎంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ అబ్దుల్ కలాం మధ్యలో కుప్పకూలి పోయి, స్థానిక బెథాని ఆస్పత్రికి తరలించబడి, 45 నిమిషాల వ్యవధిలోనే కన్నుమూశారు.

## మీ పిల్లలు అల్లరి చేయకుండా సైలెంట్‌గా ఉంటున్నారా..? అయితే జాగ్రత్త!



ఇంట్లో పిల్లలుంటే ఆ సందడే వేరు. వారి అల్లరి చేష్టలతో చిటికెలో ఒత్తిడిని మాయం చేస్తారు. అయితే కొంతమంది చిన్నారులు అల్లరి చేయకుండా.. చాలా క్రమశిక్షణతో ఉన్నట్టుగా కనిపిస్తారు. పిల్లలకు క్రమశిక్షణ నేర్పడం మంచిదే కానీ.. మరీ ఎక్కువ క్రమశిక్షణతో ఉంటూ.. ఎవరితోనూ మాట్లాడకుండా.. గొడవ చేయకుండా ఉంటే మాత్రం ప్రమాదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చిన్నారులు సంభాషణలకు దూరంగా ఉంటుంటే ఓ కంట కనిపెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు.

చిన్నారులు ఏది చెప్పినా వినకుండా.. పెద్దలకు దూరంగా జరుగుతుంటే వారికి కౌన్సిలింగ్ తప్పనిసరి అని నిపుణులు చెబుతున్నారు. పిల్లలు యాదృచ్ఛికంగా ఆశ్చర్యం వ్యక్తం చేయడం లేదా.. అన్ని విషయాలకు భయపడుతుంటే.. తప్పనిసరిగా వైద్యులకు చూపించాలి. వారి సలహాలను కచ్చితంగా పాటించాలని నిపుణులు చెబుతున్నారు. ఇంట్లో సంభాషణల్లో చిన్నారులు జోక్యం చేసుకుంటే.. పెద్దవాళ్లు వెంటనే వారి నోటిని కట్టడి చేస్తారు. పెద్దలు అలా ప్రవర్తించడం వల్ల.. చిన్నారుల మనసు నొచ్చుకోవడమే కాకుండా.. ఇక ఏ విషయాన్ని పెద్దలకు

చెప్పరు. వారిలో వారే ఒత్తిడికి గురవుతూ.. మానసిక సమస్యల్ని ఎదుర్కొంటారని నిపుణులు అంటున్నారు. అందుకే ఏ విషయంలోనైనా చిన్నారుల్ని మాట్లాడనివ్వండి. అలాగే ప్రతి విషయాన్ని వారికి అర్థమయ్యేలా పెద్దలే చెప్పాలి. అలాంటప్పుడే పిల్లలకు, పెద్దలకు మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ రాదు. వారి మధ్య బంధం కూడా బలపడుతుంది.

చిన్నారులు సమయమంతా వారితోనే గడపాలని అలక చేస్తుంటారు. ఇలా ఉన్న పిల్లలే శారీరకంగా, మానసికంగానూ ఆరోగ్యంగా బాగుంటారని నిణులు సూచిస్తున్నారు.

చిన్నారులకు క్రమశిక్షణ నేర్పుతూనే.. వారు చేసే అల్లరికి ఎక్కువ ప్రాధాన్యమివ్వమని నిపుణులు చెబుతున్నారు..

## మెడలో దేవుడి బొమ్మ ఉన్న లాకెట్లు ధరించడం సరైనదేనా..!



కొంతమంది విచిత్రంగా ప్రవర్తిస్తుంటారు. దేవుడిపై విపరీతమైన విశ్వాసం కారణంగా...మెడ, చేతులకు దేవుడి చిత్రాలతో ఉన్న లాకెట్లు ధరిస్తుంటారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం దేవుడి లాకెట్ ధరించడం సరైనదేనా...ధరిస్తే ఎలాంటి నియమాలు పాటించాలో తెలుసుకుందాం. మన దేశంలో ప్రతి అంశానికి మతపరమైన భావాలు జోడించబడి ఉంటాయి. భగవంతుడు ఎల్లప్పుడూ తోడుగా ఉంటాడాని నమ్ముతుంటారు. చాలామంది దేవుడిపై ఉన్న విశ్వాసం కారణంగా మెడ, చేతులపై దేవుళ్ల చిత్రాలు ఉన్న లాకెట్లు ధరిస్తుంటారు. విశ్వాసంతో ధరించే ఈ లాకెట్లు శాస్త్రీయంగా సరైనవేనా..? శాస్త్రం ప్రకారం.. ప్రతిదీ ఒక వ్యక్తి జీవితంలో సానుకూల, ప్రతికూల ప్రభావాన్ని కలిగి ఉంటుంది. మెడలో, చేతులకు దేవుడి లాకెట్లు ఉన్న గొలుసులను ధరిస్తుంటారు. కొన్ని వాస్తవాలను పరిగణిలోనికి తీసుకుని వాటిని వినియోగించాలి. లేదంటే వ్యక్తి జీవితంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. దేవుడి లాకెట్ వేసుకున్న తర్వాత శుభ్రత, మురికి, స్వచ్ఛత మొలైన అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం మెడలో దేవతల లాకెట్ వేసుకోవడం అంత ఈజీ కాదు. ఎందుకంటే, డ్రెస్సింగ్ చేసేటప్పుడు కొన్ని విషయాలను గుర్తుంచుకోకపోతే... అవి ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. కాబట్టి ఈ రకమైన లాకెట్ ధరించేటప్పుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. దేవతల చిత్రాలు లేదా ముఖాలు ఉన్న లాకెట్‌ను ధరించడం మంచిది కాదని జ్యోతిష్యశాస్త్రం చెబుతోంది. లాకెట్ అంటే రోజువారీ జీవితంలో శరీరంపై పేరుకుపోయిన మురికి దేవుడి లాకెట్లపై ప్రభావం చూపుతుంది. అంతేకాదు, కొన్నిసార్లు అనుకోకుండా మన మురికి చేతులతో లాకెట్‌ను తాకుతాం.

ఇది ఒక వ్యక్తి జీవితంలో ప్రతికూల శక్తి ప్రసరణకు దారితీస్తుంది. ఈ కారణంగా, అటువంటి లాకెట్లు ధరించడం మంచిది కాదని శాస్త్రాలు చెబుతున్నాయి. గ్రంథాలలో పేర్కొన్న విధంగా శుభఫలితాలను పొందడానికి, దేవతలతో సంబంధం ఉన్న యంత్రాలతో కూడిన లాకెట్‌లను ఏదైనా జ్యోతిష్కుడిని సంప్రదించిన తర్వాత ధరించవచ్చు. ఈ యంత్రాన్ని కలిగి ఉన్న లాకెట్ సరైన పద్ధతిలో ధరించినట్లయితే జీవితంలో సానుకూల శక్తిని నింపుతుంది. అలాగే జాతకంలో ఉన్న గ్రహ దోషాలు కూడా తొలగిపోతాయి.

# క్రమబద్ధీకరణపై ఆశల చిగురింత

సంగారెడ్డి : ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ప్రభుత్వం తరచూ ఆదేశాలు జారీ చేస్తున్నా.. జిల్లాలో అడుగు ముందుకు పడటం లేదు. మూడు రోజుల క్రితం మంత్రివర్గ ఉప సంఘం సమావేశమైంది. వేగవంతానికి ఆదేశాలు జారీ చేయడంతో దరఖాస్తుదారుల్లో ఆశలు చిగురించాయి. 18 బృందాల విచారణ గత ఏడాది ఫిబ్రవరిలో జీవోలు 58, 59లకు అనుబంధంగా జీవో 14ను ప్రభుత్వం జారీ చేసింది. దీని ప్రకారం 2014 జూన్ 2వ తేదీ కంటే ముందు ప్రభుత్వ భూముల్లో ఇళ్ల నిర్మాణాలు ఉన్నట్లు ఆధారాలు సమర్పించిన వారి స్థలాలను క్రబబద్ధీకరిస్తారు. 125 చదరపు గజాల వరకు ఎలాంటి రుసుం వసూలు చేయరు. జీవో 59 ప్రకారం 125 చదరపు గజాలకంటే ఎక్కువ స్థలముంటే రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయించిన ధర చెల్లిస్తే క్రమబద్ధీకరిస్తారు. ఈ నిబంధనల ప్రకారం గత ఏడాది మార్చి 31 వరకు దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలో జీవో 58 కింద 6250, జీవో 59 జీవో 5227 దరఖాస్తులు వచ్చాయి. గతేడాది జూన్, అక్టోబరు నెలల్లో దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ చేపట్టారు. ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా ఉండేలా రెవెన్యూ శాఖతో సంబంధం లేని జిల్లా స్థాయి అధికారులకు బాధ్యతను అప్పగించారు. 18 బృందాల ఆధ్వర్యంలో విచారణ చేసి జిల్లా పాలనాధికారికి నివేదిక అందజేశారు. జీవో 58 కింద కేవలం 833 మందికి మాత్రమే ధ్రువపత్రాలు ఇచ్చారు. జీవో 59 కింద 471 మంది లబ్ధిదారులను గుర్తించి మూడు విడతల్లో సొమ్ము చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని తాఖీదులు పంపారు. మిగిలిన వేలాది దరఖాస్తులు ఇంకా పెండింగులోనే



ఉన్నాయి. 2015లో ఇచ్చిన జీవోలు 58, 59 సక్రమంగా అమలు కాలేదనే విమర్శలున్నాయి. అర్హులకు అన్యాయం జరిగిందనే విమర్శలున్నాయి. రూ.లక్షలు చెల్లించినా క్రమబద్ధీకరించలేదు. ఈ నేపథ్యంలో పాత నిబంధనలతోనే గతేడాది కొత్తగా జీవో ఇచ్చారు. ప్రస్తుతం వేలాదిగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని, ఏ దరఖాస్తునూ తిరస్కరించలేదని అధికారులు చెబుతున్నారు. క్రమబద్ధీకరణకు జిల్లాలో ప్రత్యేక బృందం పనిచేయాలని, అర్హులకు భరోసా కల్పించాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు. విచారణ ప్రక్రియ పూర్తయినందున అర్హుల జాబితాను ప్రకటిస్తే వాయిదాల ప్రకారం డబ్బులు చెల్లించి క్రమబద్ధీ కరించుకుంటామని లబ్ధిదారులు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేస్తామని సంబంధిత విభాగ అధికారి గంగాధర్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

# మొక్కే కదా అని వదిలేస్తే...

వైరా, తల్లాడ: రెండు బోర్లు వేసినా పడలేదు. సమీపంలోని చెరువు నుంచి మోటర్లతో నీటినందిస్తున్నారు. సరైన నిర్వహణ లేక మొక్కలు ఎండుతున్నాయి. వనం కళ తప్పింది. ట్రాకులు దెబ్బతిన్నాయి. పల్లె ప్రకృతి వనం కొణిజర్ల మండలం సింగరాయపాలెంలోనిది. అందమైన పూల మొక్కలు, వాకింగ్ ట్రాక్, ఇతర సదుపాయాలున్నాయి. ఈ వనాన్ని గతంలో మంత్రి కేటీఆర్ సైతం అభినందించారు. ప్రతిరోజు మొక్కలకు నీరు అందించడం, నిర్వహణను పర్యవేక్షించడంతో అందంగా ఉండి స్థానికులకు ఆహ్లాదకరంగా మారింది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె ప్రకృతి వనాలు జిల్లాలో కొన్నిచోట్ల ప్రభను కోల్పోతున్నాయి. చేతికొచ్చిన మొక్కలు ఎండుతున్నాయి. నిర్వహణ తీరు బాగున్నచోట్ల ఆహ్లాదకరంగా కనిపిస్తున్నాయి. నిర్వహణకు గత రెండేళ్ల నుంచి నిధులు రాకపోవటం సమస్యగా మారింది. వేసవి మండుటెండల నేపథ్యంలో మొక్కలు ఎండకుండా నియంత్రించే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు స్థల లభ్యత లేకున్నా కొన్నిచోట్ల దాతల ఔదార్యంతో సేకరించి అందుబాటులోకి తెచ్చారు. అరెకరం, ఎకరం, కొన్నిచోట్ల రెండెకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. ఎకరం విస్తీర్ణంలో ఉంటే నాలుగు వేలు, అరెకరం ఉంటే రెండు వేల చొప్పున మొక్కలు నాటారు. మెజార్టీ పంచాయతీలు కడియం నుంచి అధిక మొత్తం వెచ్చించి మొక్కలు కొనుగోలు చేశారు. చిన్న పంచాయతీలు సైతం ఇందుకోసం రూ. 2 లక్షల కేటాయించారు. కొన్నిచోట్ల ప్రభుత్వ నర్సరీల్లో వాటినే ఏర్పాటు చేశారు. మొత్తంగా మొక్కలు, ఫెన్సింగ్, మట్టి, ట్రాకింగ్ వంటి సౌకర్యాలకు ఒక్కో వనానికి రూ. 5-8 లక్షల వరకు ఖర్చయింది.



మొదటి రెండేళ్ల కాలంలో నిర్వహణకు ఉపాధి నిధులు కేటాయించారు. ఫెన్సింగ్, గేట్లు, ఇతర బోర్లకు నిధులు ఈజీఎస్ నుంచి వెచ్చించారు. వాచర్‌ను ఏర్పాటు చేసి ప్రతి నెలా రూ. 6వేల వరకు వేతనం ఇచ్చేవారు. నీళ్లు పోసేందుకు, గడ్డి తొలగింపునకు రూ. 7-8 వేలు ప్రతి నెలా ఉపాధి పథకం నుంచి అందించేవారు. గత ఏప్రిల్ నుంచి నిర్వహణ బాధ్యతలను గ్రామపంచాయతీలకు పూర్తిస్థాయిలో అప్పగించారు. పంచాయతీలే వేతనాలు చెల్లిస్తున్నాయి. నిధుల లేమితో బాధపడుతున్న వాటికి ఇదో భారంగా మారింది. ట్రెజరీ వద్దనే నెలల తరబడి నిధులు మూలుగుతుండటంతో సవాల్‌గా మారింది. మొత్తంగా నిధుల లేమి, నిర్వహణలో నిర్లిప్తత, నీటి కొరత వంటి సమస్యలతో కొన్ని వనాల్లో పచ్చదనం క్రమేపీ కనుమరుగవుతుంది. ఇప్పటికే ఎండలు మండుతున్న నేపథ్యంలో మొక్కలు ఎండిపోతున్నాయి.

# రెండు మండలాల వారధికి మోక్షమెన్నడో?

కోనరావుపేట:వంతెనలు, రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడం లేదు. రెండు మండలాల వారధితోపాటు తారు రోడ్డు నిర్మాణానికి మోక్షం లభించడం లేదు. అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించి ఏళ్లు కావస్తున్నా నిధులు మంజూరు కావడం లేదు. దీంతో రాకపోకలకు వాహన దారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోనరావుపేట మండలం మామిడిపల్లి-చందుర్తి మండలం ఎన్గల్ మధ్య రెండు మండలాల వారధితోపాటు తారు రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు కోసం పంపిన ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. సుమారు 5 కిలో మీటర్ల మేర మట్టి రోడ్డు ఉండటంతో వాహనదారులు, రైతులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో రోడ్డు మరింత అధ్వానంగా మారటంతో వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు రాకపోకలు నిలిచిపోవటం పరిపాటిగా మారింది. వాహనదారులు, రైతులు వ్యయ, ప్రయాసలకు లోనవుతున్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తరవాత శీతాకాలం, వేసవిలో మట్టి రోడ్డులో రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంటుంది. రెండు మండలాలకు మధ్యలో ఉన్న నక్కవాగు ఒర్రెలో తరచూ నీరు పారటంతో ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు కూరుకుపోయి అవస్థలు పడుతు న్నారు. సుమారు 2 వేల ఎకరాల్లో పండించిన పంట ఉత్పత్తులను ఇళ్లకు తరలించటానికి రైతులు ఇబ్బంది పడుతున్నారు. గుంతలమయంగా మారిన మట్టి రోడ్డును



రైతులు తాత్కాలికంగా మరమ్మతులు చేయించినా ప్రయోజనం లేకుండా పోతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేయాలని స్థానికులు కోరుతున్నారు. మామిడిపల్లి-ఎన్గల్ మధ్య తారు రోడ్డు నిర్మాణానికి ఎదురుచూపులు తప్పటం లేదు. రోడ్డు సౌకర్యం లేక చందుర్తి మండల కేంద్రానికి వెళ్లటానికి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. మట్టి రోడ్డు గుంతలమయంగా మారటంతో పాటు నక్కవాగు తరచూ పారటంతో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. వంతెనతోపాటు రోడ్డు నిర్మాణం చేపడితే సౌకర్యంగా ఉంటుంది.

# ఆదివాసీ పల్లెల్లో దాహం కేకలు...

ఆదిలాబాద్: వేసవి రాకముందే ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీ పల్లెల్లో నీటి ఎద్దడి నెలకొంది. మిషన్ భగీరథ నీరు రాక దాహార్తిని తీర్చుకోవడం కోసం కోసుల దూరంలో ఉన్న నీటి వనరులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఉమ్మడి జిల్లా ఏజెన్సీలో పరిధిలో 129 ఆదివాసీ ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా లేదని అధికార యంత్రాంగం 2016లోనే గుర్తించింది. అదే ఏడాది ఒక్కో ఆదివాసీ గూడేనికి రూ. 4.53 లక్షల వ్యయంతో సౌరశక్తి పంపుసెట్లను ఏర్పాటు చేసేలా గ్రామీణ నీటి సరఫరా యంత్రాంగం రూ. 5.84 కోట్లను కేటాయించింది. రాజస్థాన్‌కు చెందిన జైన్ ఇరిగేషన్ సిస్టం కంపెనీతో 90 రోజుల వ్యవధిలో నీటి వసతి కల్పించేలా ఆర్‌డబ్ల్యూఎస్ ఒప్పందం కుదుర్చుకుంది. నిధులు నీళ్లలా కరిగిపోయాయే తప్పితే ఏ ఒక్క ఆదివాసీ గ్రామానికి తాగునీరు అందలేదు. మిషన్ భగీరథ పైపులైన్లు, ట్యాంకులు నిరుప యోగంగా మారాయి. భగీరథ కోసం రూ.కోట్లు ఖర్చయినా ఆదివాసీ పల్లెల్లో సరైన రీతిలో సరఫరా కావడం లేదు. అధికారుల మధ్య సమన్వయలోపం ఆదివాసీ పల్లెలకు శాపంగా పరిణమిస్తోంది. నేరడిగొండ మండలం పీచరలో 370 జనాభా ఉండే ఈ పల్లెలో అందరిదీ ఆదివాసీ నాయకపోడు తెగనే. ఊళ్లోఉండే రెండు బోర్లు పని చేయడం లేదు. మిషన్ భగీరథ ట్యాంకు నిర్మించడంతో ఆ బోర్లకు మరమ్మతులు చేయలేదు. ఇప్పుడు భగీరథ నీళ్లు రావడంలేదు.



పాత బోర్లు పని చేయడం లేదు. ఫలితంగా ఊరవతల ఉన్న ఒకే ఒక బోరుపై ఆధారపడాల్సి వస్తోంది. ప్రతి రోజు వేకువన 5, 6 గంటల నుంచి ఉదయం 11 వరకు నీటి కోసం కుస్తీ పట్టక తప్పడం లేదు. బోరునీళ్లు రాకుంటే గ్రామానికి చెందిన హన్మంతు అనే రైతు పంట చేనుకు అమర్చిన పైపునుంచి నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తోంది. సమస్య ఎమ్మెల్యే, ఎంపీ దృష్టికి వెళ్లినా పరిష్కారం కాలేదనేది ఆదివాసీల ఆవేదన.. తిర్యాణి మండలం ఆదివాసీ పల్లె ఇప్పగూడ దుస్థితి ఇది. మొత్తం 15 కుటుంబాలు. 60 మంది జనాభా. మనిషికి సగటున 100 లీటర్ల చొప్పున 6 వేల లీటర్ల నీరు అవసరం.


# ప్రకృతి వనం.. ఆహ్లాదం కనం



జూలూరుపాడు:నాలుగేళ్లుగా వీటి కోసం రూ.కోట్ల నిధులు వెచ్చిస్తోంది. ఉపాధి పథకం ద్వారా వనాల్లో మొక్కలు నాటించింది. ఆ తరువాత నిర్వహణ బాధ్యతను గ్రామ పంచాయతీలకు అప్పగించింది. వీటి నిర్వహ ణలో నిర్లక్ష్యం కనిపిస్తుండటంతో చాలాచోట్ల ప్రకృతి వనాలు ప్రభను కోల్పోతున్నాయి. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని 479 గ్రామ పంచాయతీల్లో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు. వీటికి తోడు బృహత్ ప్రకతి వనాలు అందుబాటులోకి తెచ్చారు. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనాల్లో మాత్రం 1500 నుంచి 2వేల వరకు మొక్కలు నాటారు. ఒక్కో వనం సుమారు ఎకరం విస్తీర్ణంలో ఉండాలని చెప్పినా, స్థలాభావం వల్ల 10కుంటల విస్తీర్ణం నుంచి ఎకరం వరకు ఏర్పాటు చేశారు. ఆరంభం నాటి శ్రద్ధ ఆ తరువాత చూపకపోవడం వల్ల కొన్నిచోట్ల మొక్కలు ఎదుగూబొదుగు లేకుండా పోయాయి. మరికొన్ని గ్రామాల్లో పచ్చదనం, ఆహ్లాదం పంచుతున్నాయి. చనిపోయిన మొక్కల స్థానంలో తిరిగి నాటాల్సి ఉన్నా పట్టించుకోనిచోట్ల పలుచగా కనిపిస్తున్నాయి. ప్రకృతి వనాల్లో మొక్కలు ఎదగడానికి సరిపడా నీటి వసతి కల్పించాల్సి ఉంది. చాలాచోట్ల నీరు లేకపోవడంతో పెరగడం లేదు. వేసవిలో వీటి పెంపకంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

పంచాయతీ ట్యాంకుల ద్వారా నీరందిస్తున్నా ఈ ప్రక్రియ సక్రమంగా లేదు. పంచాయతీ సిబ్బందిపై పర్యవేక్షణ ఉండటం లేదు. కొన్ని మొక్కలకు నీరు పట్టి, మరికొన్నింటిని వదిలేస్తున్నారు. ముందు భాగంలో పచ్చదనం కనిపిస్తుండగా, వెనుక భాగంలో ఎండిపోయిన మొక్కలు దర్శనమిస్తున్నాయి. వనాల్లో ఎండిన కొమ్మలు వేరు చేయడం లేదు. కాలిబాటల్లో చెత్తాచెదారం దర్శనమిస్తోంది. జిల్లాలో ప్రకృతి వనాల్లో సుమారు 12లక్షల మొక్కలు నాటారు. నిర్వహణ తీరు బాగా ఉన్నచోట కనువిందు చేస్తున్నాయి. మొక్కలు ఎదిగి మానులను తలపిస్తున్నాయి. కానీ వీటిల్లోకి జనాలు ప్రవేశించి సేదతీరే అవకాశం లేకుండా పోయింది. పంచాయతీ ఆధ్వర్యంలో సందర్శకుల కోసం బల్లలు, నడక దారులు ఏర్పాటు చేయాల్సి ఉన్నా అవి కనిపించడం లేదు. పాలకవర్గాలు ప్రకృతి వనాలకు గేట్లు ఏర్పాటుచేసి తాళాలు వేసి ఉంచుతున్నారు. జూలూరుపాడు మండలంలో 24 ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. అయిదింటి ఆనవాళ్లు కనిపించడం లేదు. ఇంకోపక్క గుండ్లరేవు, పాపకొల్లు, జూలూరుపాడులోని మెగా ప్రకృతి వనం, పడమటినర్సాపురంలోని ప్రకృతి వనాలు కనువిందు చేస్తున్నాయి. పినపాక మండలంలోని సీతారంపురంలో మొక్కలకు ట్యాంకు ద్వారా నీరు పోస్తున్నా సక్రమంగా అందడం లేదు. మరోవైపు ఈ మండలంలో నాలుగు మెగా వనాలున్నాయి. వీటిలో పాతరెడ్డిపాలెంలో 10వేల మొక్కలకు 2, 3 వేలు మాత్రమే కనిపిస్తున్నాయి. చంద్రుగొండ మండలంలో 14 పల్లె ప్రకృతి వనాలు ఉండగా, తుంగారం, రేపల్లెవాడలో అధ్వానంగా ఉన్నాయి. అనేకచోట్ల బల్లలు కూడా ఏర్పాటు చేయలేదు. బూర్గంపాడు మండలంలోని అనేక వనాల్లో ఎండు కొమ్మల్ని కత్తిరించడం లేదు. ట్రాక్‌లు ఉన్నా ఎండిన ఆకులు, కొమ్మలతో అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. ఆళ్లపల్లి మండలం అడవి రామవరం ప్రకృతి వనంలో మొక్కలకు నీటి సౌకర్యం లేదు. ఆళ్లపల్లిలో మెగా ప్రకృతి వనంలో నీరందించేందుకు జనరేటర్‌ను ఏర్పాటు చేశారు.

# అద్దె భవనాలు.. అన్నీ సమస్యలు!



కరీంనగర్: నెలకు రూ. 1.30 లక్షల అద్దెతో ప్రైవేటు భవనంలో నిర్వహిస్తున్నారు. ఇటీవల భవనం పైనుంచి పదో తరగతి విద్యార్థిని దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గతంలో సిబ్బంది ఒకరు విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. 552 మంది పాఠశాల, ఇంటర్ విద్యార్థులు అరకొర వసతుల మధ్య చదువుకుంటున్నారు. బడి పక్కనే మురుగు నిల్వతో దుర్వాసన వస్తోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టూ రక్షణ చర్యలు చేపట్టాలని భవన యజమానికి పలుసార్లు చెప్పినట్లు ప్రిన్సిపల్ సౌజన్య తెలిపారు. జిల్లాలో ఈ రెండు గురుకుల పాఠశాలలే కాదు అన్ని చాలా గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఎల్ఎండీలోని బాలికల గురుకుల పాఠశాలకు మాత్రమే సొంత భవనం ఉంది. మిగతా అన్ని చోట్ల అద్దె భవనాల్లోనే అరకొర వసతుల మధ్య నిర్వహిస్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేద%రి% విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలని వీటిని ఏర్పాటు చేసిన ప్రభుత్వం వసతులు కల్పించడంలో శ్రద్ధ చూపించడం లేదు. ప్రభుత్వం మరోసారి అదనంగా జిల్లాకు ఒక గురుకులం చొప్పున విద్యాసంవత్సరం మధ్యలో మంజూరు చేసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 13 బీసీ బాలురు, 13 బాలికల గురుకులాలు నిర్వహిస్తున్నారు. 5వ తరగతి నుంచి పదో తరగతి వరకు ఒక తరగతికి 40 మంది విద్యార్థులు ఉండగా రెండు సెక్షన్లు కొనసాగుతున్నాయి. ఇలా ఆరు తరగతులకు 12 గదులు అవసరం. ల్యాబ్‌ల నిర్వహణ, స్టాఫ్ రూం, కార్యాలయ గది, వంటశాల, డైనింగు హాల్ వీటన్నింటికీ 6గదులు అవసరం.వసతుల్లేక ఇబ్బందులు పడుతుండగా జిల్లాలోని 13 పాఠశాలల్లో ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేశారు. దీంతో సమస్యలు రెట్టింపయ్యాయి. తరగతి గదులతోపాటు ల్యాబ్‌లు, కార్యాలయ గది,స్టాఫ్‌రూం అదనంగా కావాల్సిఉంది. స్నానాల గదులు, మరుగుదొడ్లు, ఇతర వసతుల్లేక విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. 2019లో ఏర్పాటు చేసిన వీటికి ఫర్నీచర్

# మళ్లీ నకిలీ విత్తనాల దందా!

కాగజ్‌నగర్ : ఒకవైపు ప్రభుత్వాలు నకిలీ విత్తనాలతో అన్నదాతలు మోసపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఈమేరకు పంట సాగులో కీలకమైన విత్తనాలపై క్యూఆర్ కోడ్ తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ దళారులు నకిలీ విత్తనాల దందాను కొనసాగిస్తున్నారు. ఆదిలాబాద్, కుమురంభీం జిల్లాల్లో ఎక్కువగా పత్తిని సాగుచేస్తుంటారు. దీన్ని ఆసరాగా చేసుకుని దళారులు నకిలీ దందాను మొదలుపెట్టారు. ఈక్రమంలో ఇటీవల నకిలీ పత్తి విత్తనాలు రవాణా చేస్తూ రామగుండం టాస్క్‌ఫోర్సు పోలీసులకు పట్టుబడిన ఘటనలో ముఖ్య సూత్ర ధారులపై వారు ఆరా తీస్తున్నారు. గతంలో సరఫరా చేసిన వారి పాత్ర ఉన్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన పలువురు దళారులు ఆయా సీజన్లకు ముందే కాగజ్‌నగర్, మంచిర్యాల, బెల్లంపల్లిలలోని పలు లాడ్జింగులలో బస చేస్తున్నారు. జిల్లాలోని మారుమూల మండలాలైన పెంచికల్‌పేట, బెజ్జూరు, చింతలమానేపల్లి, నెన్నెల, తాండూరు, వేమనపల్లి, చెన్నూరు తదితర మండలాల్లో సబ్ ఏజెంట్లను నియమించుకుంటున్నారు. వారి ద్వారా నకిలీ విత్తనాలను సరఫరా చేస్తున్నారు. ఇప్పటికే పలువురు దళారులతో మంతనాలు జరిపి, వీటి పంపిణీ ప్రారంభించినట్లు తెలిసింది. వివిధ రాష్ట్రాల నుంచి నకిలీ పత్తి విత్తనాలు, నిషేధిత గడ్డిమందును పలు ప్రైవేటు ట్రాన్స్‌పోర్టులు, కొబ్బరిబొండాల రవాణా లారీల్లో దిగుమతి



చేస్తున్నారు. కుమురంభీం జిల్లా, మహారాష్ట్ర సరిహద్దులోని దళారులు గోదాంలను ఏర్పాటు చేసుకొని నిల్వ చేస్తున్నారు. ప్రధానంగా రాత్రి, వేకువజామున వాహనాల్లో ఆయా మండలాల్లోని సబ్ ఏజెంట్లకు సరఫరా చేసి, తమ దందాను రహస్యంగా కొనసాగిస్తున్నట్లు సమాచారం. నకిలీ విత్తన, నిషేధిత గడ్డి మందులను వాడితే భూమి సారం తగ్గిపోతుంది. దీంతోపాటు రైతులు క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉంది. దిగుబడులు సాధించవచ్చునని భావించి పలువురు కొనుగోలు చేసి విక్రయిస్తున్న వారిని మినహా అసలు సూత్రధారులను పట్టుకున్న దాఖలాలు లేవు. ఆయా శాఖల అధికారులకు అసలు వ్యక్తులు తెలిసినప్పటికీ 'మామూలు'గానే వదిలి వేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

# చుట్టూ ప్రహరీ.. సర్కారు భూమి హరీ



ఆసిఫాబాద్ : ఏకంగా క్వారీ స్థలాలనే కబ్జా చేస్తున్నారు. మొరం, కంకర క్వారీలు కొనసాగిన 42 ఎక రాల ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్నుపడింది. దశాబ్దం పాటు అక్కడ ఆయా క్వారీలుగా కొనసాగగా.. ప్రతి నెలా లీజుకు తీసుకున్న వారు గనులశాఖకు రూ. 25 వేలు రుసుం చెల్లించారు. గడువు ముగిసిన అనంతరం ఇక్కడ తవ్వకాలు నిలిచిపోయాయి. తదనంతరం ఈ స్థలాలచుట్టూ ఏకంగా ప్రహరీ నిర్మించి హద్దులు ఏర్పాటు చేసుకున్నారు. నాలుగు ఎకరాల వరకు సర్కారీ స్థలాలు కబ్జాకు గురవుతున్నా.. సంబంధిత అధికారులు స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది. జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణంలో బోరిగాం శివారులో ఉన్న 101 సర్వే నంబర్‌లో 5 హెక్టార్లలో, వడ్డెర సేవా సంఘం పేరుతో 2014 నుంచి 2024 వరకు భవన నిర్మాణానికి అవసరమయ్యే రాళ్లు, మొరం తరలించే క్వారీల కోసం గనులశాఖ అనుమతులు ఇచ్చింది. ఇదే సర్వే నంబర్‌లో మరో 5 ఎకరాల భూమిని తిరుపతయ్య పేరు మీద 2019 వరకు లీజు ఉంది. ప్రస్తుతం ఇక్కడ క్వారీల నుంచి కంకర, రాళ్లు తీయడం లేదు. ఈ తరుణంలో ఆ క్వారీ భూములపై కన్నేసిన ఓ వ్యక్తి చుట్టూ ఎంచక్కా ప్రహరీ నిర్మించేశాడు. ఈక్రమంలో రాళ్లు, మొరం పైపైనే తవ్వడం వల్ల కాస్త మట్టి పోసి చదును చేసి, వెంచర్లు వేయాలని సదరు కబ్జాదారుడి ఆలోచన. జిల్లావ్యాప్తంగా బీడీపీపీ భూములు, అసైన్డ్ భూములను, లావుణి పట్టా ఉన్న వాటిని ప్లాట్లు చేసి బాండ్ పేపర్ల మీద రాస్తూ విక్రయిస్తున్నారు. సర్కారీ స్థలాలను కబ్జా చేస్తున్న వ్యక్తులు స్థానిక అధికారులను మచ్చిక చేసుకుని క్రయ విక్రయాలకు అడ్డులేకుండా చూస్తున్నారు. అనంతరం స్థానిక పంచాయతీల అధికారుల నుంచి ఇంటి నంబర్లు ఇప్పించడంలో సఫలీకృతం కావడంతో ఇష్టానుసారంగా నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఈ తతంగం పూర్తి అయ్యే వరకు రూ.లక్షలు, కోట్లు చేతులు మారడంతో అక్రమం సక్రమంగా పట్టాలెక్కుతోంది.

# నీరున్నా.. గొంతెండాల్సిందేనా?

అనంతపురం: : పాలకుల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలు తాగునీటి ఎద్దడి ఎదుర్కొం టున్నారు. అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో వ్యవసాయ బోర్ల నుంచి నీటిని తెచ్చుకుంటు న్నారు. కొందరు బిందెకు రూ.10 చెల్లిస్తున్నారు. నలుగురు సభ్యులున్న కుటుంబం రోజుకు సగటున రూ.50 ఖర్చు చేస్తోంది. ఎండాకాలం ప్రారంభం కాకముందే సమస్య జటిలంగా మారడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. శ్రీరామిరెడ్డి పథకం ద్వారా పెన్నహోబి లం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి మడకశిర, పరిగి ప్రాంతాల్లోని సుమారు 200 గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. గుడిబండ మండ లంలోని పంపుహౌస్‌లో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురికావడంతో ఆయా గ్రామాలకు రెండు వారాల నుంచి నీరు రావడం లేదు. దీంతో బిందె రూ.10 చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు ప్రజలు వాపోతున్నారు. ఉమ్మడి జిల్లాలో శ్రీసత్యసాయి పథకం ద్వారా 600 పంచాయతీలకు తాగునీరు అందిస్తున్నారు. గతేడాది నవంబరులో వరదలకు పైపులైన్లు కొట్టుకుపోవడంతో పుట్టపర్తి నియోజకవర్గంలోని 63 గ్రామాలకు సరఫరా నిలిచిపోయింది. బుక్కపట్నం, కొత్తచెరువు, పుట్టపర్తి గ్రామీణ మండలాల పరిధిలోని గ్రామాల్లో స్థానిక పథకాలపైనే ఆధారపడుతున్నారు. పథకం కింద పనిచేసే 550 మంది కార్మికులకు నాలుగు నెలల జీతం రాలేదు. రూ.6 కోట్ల మేర చెల్లించాల్సి ఉంది. నిర్వహణ బాధ్యత నుంచి ఎల్‌అండ్‌టీ తప్పుకున్న తర్వాత పరిస్థితి అధ్వానంగా మారింది. ఉరవకొండ నియోజకవర్గంలో 40 గ్రామాలకు తాగునీటి సరఫరాలో సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే శివరామిరెడ్డి అధికారులకు ఫిర్యాదు చేయడం గమనార్హం. ఉరవకొండ పంచాయతీలో 5 రోజులకు ఒకసారి సరఫరా చేస్తున్నారు. మండల పరిధిలోని వెలిగొండ గ్రామానికి 15 రోజుల నుంచి నీరు రావడం లేదు. రాయదుర్గం



పట్టణానికి హెచ్చెల్సీ నుంచి సరఫరా చేస్తున్నారు. కణేకల్లులోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో నీటిని నింపి పురపాలికకు ఇస్తున్నారు. మోటార్లు మరమ్మతులకు గురికావడంతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పూర్తిస్థాయిలో నింపలేదు. వాల్మీకినగర్, సిద్దేశ్వరనగర్, సైఫోర్, హిమాయత్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఎద్దడి నెలకొంది. డి.హీరేహాళ్ మండలంలో స్థానిక పథకాలు ప్రజల దాహార్తిని తీర్చడం లేదు. గతేడాది వేదవతిలో వరదల కారణంగా పైపులైన్లు కొట్టుకుపోయాయి. వాటిని శాశ్వతంగా పునరుద్ధరించలేదు. తాత్కాలిక మరమ్మతులకు రూ.50 లక్షలు ఖర్చు చేయగా ఇప్పటివరకు బిల్లులు రాలేదు. గతంలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసిన వారికి రూ.6 కోట్ల చెల్లించాల్సి వస్తోంది. దీంతో పనులు చేపట్టడానికి ముందుకు రావడం లేదు. శ్రీరామిరెడ్డి పథకానికి సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోవడంతో సరఫరా నిలిచిపోయింది. మరమ్మతులు పూర్తి చేసి పునరుద్ధరిస్తాం. ఇప్పటికైతే జిల్లాలో నీటిఎద్దడి లేదు. అవసరం ఉన్న చోట్ల స్థానిక పథకాల ద్వారా అందిస్తున్నాం. పెండింగ్ బిల్లులపై ప్రభుత్వానికి నివేదించాం. శ్రీసత్యసాయి పథకం కార్మికులకు త్వరలోనే జీతాలు చెల్లిస్తాం.

# నిధులున్నా.. నిష్ప్రయోజనం

### బిల్లుల అప్‌లోడ్‌కు ముగిసిన గడువు
### సాంకేతిక కారణాలతో దాటవేత

హిందూపురం:మున్సిపాలిటీలకు రాజ్యాంగబద్ధంగా విధులు, నిధులు కేటాయించారు. వీటిపై సర్వాధికారం స్థానిక సంస్థలదే. వీటిపై రాష్ట్ర ప్రభుత్వం పెత్తనంతో మున్సిపాలిటీలు అల్లాడుతున్నాయి. నిధులు జమ చేసే అధికారాన్ని సీఎఫ్ఎంఎస్ పేరుతో ప్రభుత్వం తన చేతిలోకి తీసుకొంది. ఫలితంగా మున్సిపల్ ఖా తాల్లో నిధులు దండిగా ఉన్నా ఇవ్వలేని దుస్థితి నెలకొంది. అభివృద్ధి పనులు చేసిన గుత్తేదారులు అప్పుల పాలవుతున్నారు. హిందూపురం మున్సిపల్ ఖజానాలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.15 కోట్లు ఉన్నాయి. పట్టణంలో ఆస్తి, ఖాళీ జాగా, ఇతరత్రా పన్నుల రూ పంలో రూ.4.5 కోట్ల జమ అయింది. ప్రస్తుతం మున్సిపాలిటీ ఖాతాలో దాదాపుగా రూ.20 కోట్లు ఉన్నాయి. నిధులు పుష్కలంగా ఉండటంతో గుత్తేదారులు పనులు చేశారు. ఈ నిధులతో పలు కాలనీల్లో మురుగు కాలువలు, రహదారుల నిర్మాణం చేపట్టారు. దాదాపు రూ.10 కోట్ల వి లువైన పనులు చేశారు. వీటిలో సాధారణ నిధులతో చేసిన పనులకు సంబంధించి రూ.3.13 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేసిన పనులు రూ.2.6 కోట్ల బిల్లులను 5 నెలల కిందటే సీఎఫ్ఎంఎస్‌లో అప్‌లోడ్ చేశారు. వాటికి బిల్లుల చెల్లింపు జరగలేదు. బిల్లుల అప్‌లోడ్‌కు నూతన సాఫ్ట్‌వేర్‌ను తీసుకొస్తున్నామని చెప్పి.. గత 5 నెలలుగా సాంకేతిక కారణాలతో బిల్లులను సీఎఫ్ఎంఎస్‌లోకి అప్‌లోడ్ కాకుండా చేశారు. ఇలా చేయడంతో మున్సిపాలిటీలో దాదాపు రూ.4 కోట్ల



బిల్లు లు అప్‌లోడ్ కాకుండా నిలిచిపోయాయి. ఈ సమస్యను మున్సిపల్ అధికారులు పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో ఈ ఆర్థిక సంవత్సరంలో బిల్లులు ఏవైనా సరే ఫిబ్రవరి 15వ తేదీలోపు ఆన్‌లైన్ చేయాలని వారం రోజుల కిందట ఆదేశాలు వచ్చాయి. ము న్సిపల్ అధికారులు రాత్రింబవళ్లు శ్రమించినా సాఫ్ట్‌వేర్‌లో సాంకేతిక సమస్యలు తీరలేదు. బిల్లులు అప్‌లోడ్ కాలేదు. రాత్రి 11 గంటల వరకు ఒక్క బిల్లు అప్‌లోడ్ కాలేదు. గడువు ముగిసింది. ఈ ఆర్థిక సంవత్సరానికి ఇంతే. అప్పులు చేసి పనులు చేసిన గుత్తేదా రులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికే పనులు నిలిపివేశారు. మున్సి పల్ ఖజానాలో నిధులు ఉన్నా, అభివృద్ధి జరగని దుస్థితి పట్టణాల్లో నెలకొంది. గుత్తేదారులు చేసిన పనుల వివరాలను ఎం బుక్‌లో నమోదు చేసి బిల్లుల ను అప్‌లోడ్ చేస్తున్నాం. మంజూరు ప్రభుత్వం చేతిలో ఉ ంటుంది. కొన్ని నెలలుగా సీఎఫ్ఎంఎస్‌లో సాంకే తిక కారణాలతో ఇబ్బందులు ఉన్న మాట నిజమే. బిల్లుల అప్‌లోడ్‌కు మరింత గడువు పెంచాలని ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

# రూ. లక్షలు వెచ్చించారు.. మూలన పడేశారు!

### వినియోగంలోకి రాని రక్తపరీక్ష యంత్రాలు



కళ్యాణదుర్గం: సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో రక్త పరీక్షలతోపాటు రక్తాన్ని నిల్వ చేసేందుకు ప్రభుత్వం రూ. లక్షలు వెచ్చించి యంత్రాలు, పరికరాలు అందించింది. వాటిని పెట్టెల్లోనే భద్రంగా ఉంచారు. ప్రస్తుతం ఆ పెట్టెలకు చెదలు పడుతున్నాయి. ఫలితంగా యంత్ర పరికరాలు పాడైపోయే అవకాశం ఉంది. అనం తపురం జిల్లాలోని కళ్యాణదుర్గం, రాయదుర్గం, శింగనమల, ఉరవకొండ, గుత్తి, కణేకల్లు, కొనకొండ్ల, పామిడి సామాజిక ఆరోగ్య కేంద్రాలకు ఈ యంత్రాలు గతేడాది సెప్టెంబరులో వచ్చాయి. వాటిని ఏర్పాటు చేసేందుకు కొన్నిచోట్ల గదుల కొరత ఉండగా.. మరికొన్నిచోట్ల కొత్త భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. దీంతో యం త్రాలు ఉన్నా.. నిరుపయోగంగా మారాయి. ప్రతి సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఐదు రక్తగ్రూపులకు సంబంధించి రక్తాన్ని నిల్వ చేసుకోవాల్సి ఉంటుంది. వాటిని భద్రపరిచే గదుల్లో ఫ్రిడ్జ్‌లు ఉన్నా.. ఏసీలు లేవు. దీనికితోడు రక్తపరీక్ష చేసే యంత్రాలు వచ్చినా వాటిని ఏర్పాటు చేయలేక పోయారు. యంత్రాలను సరఫరా చేసిన సంస్థ ప్రతినిధులు వచ్చి ఏర్పాటు చేయాల్సి ఉందని అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. పెట్టెలకు చెదలు పట్టడంతో సిబ్బంది గమనించి శుభ్రం చేయించారు. ఈ విషయమై ఇన్‌ఛార్జి డీసీహెచ్ఎస్ కృష్ణవేణిని వివరణ కోరగా ప్రతి సామాజిక కేంద్రంలో ఐదు రక్తగ్రూప్‌లకు సంబం ధించి రక్తం అందుబాటులో ఉ ండాల్సి ఉంది. ఇప్పటికే వాటికి సంబం ధించి ఫ్రిడ్జ్‌లు ఏర్పాటు చేశాం. ఏసీలు లేవు. రక్తపరీక్ష యంత్రాలు ఆస్పత్రు లకు చేరాయి. వాటిని సదరు సంస్థ వారు వచ్చి ఇన్‌స్టాల్ చేసి వాటి గురించి తెలియజేయాల్సి ఉంది. త్వరలోనే వాటిని వినియోగంలోకి తీసుకొచ్చేలా చూస్తాం.

## రెడ్డిగూడెం ఎస్ఐపై విచారణకు కోర్టు ఆదేశం


ఎన్టీఆర్ జిల్లా: రెడ్డిగూడెం ఎస్ఐ పై విచారణకు మైలవరం కోర్టు ఆదేశించింది. మేజర్లు అయిన వారు ప్రేమించుకుని పెళ్ళి చేసుకుంటే వారి కుటుంబాన్ని ఎస్ఐ పోలీస్ స్టేషన్‌కు పిలిచి అనుచితంగా ప్రవర్తించారని బాధిత కుటుంబం మైలవరం కోర్టును ఆశ్రయించింది.

దీనిపై స్పందించిన న్యాయస్థానం... రెడ్డిగూడెం ఎస్ఐ ఆనంద్ కుమార్‌పై విచారణ చేపట్టి రిపోర్టును సమర్పించాలని మైలవరం ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు సీఐని ఆదేశించింది. ఎన్టీఆర్ జిల్లా, రెడ్డిగూడెం మండలం, సీతారాంపురం గ్రామంలో నీలిమ, జనార్దన్ దంపతుల కుటుంబం నివాసముంటుంది. అదే గ్రామంలో ఉంటున్న ప్రత్యూష అనే యువతిని జనార్దన్ చిన్న కుమారుడు పృథ్వీ ప్రేమించాడు. వారి ప్రేమను ప్రత్యూష తల్లిదండ్రులు నిరాకరించారు. దీంతో ప్రేమికులు పృథ్వీ, ప్రత్యూష ఎవరికీ చెప్పకుండా గత నెల 29న పెళ్ళి చేసుకోడానికి ఇంట్లో నుంచి వెళ్ళిపోయారు. ఇది గమనించిన ప్రత్యూష తల్లిదండ్రులు రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# ఒడిసి పట్టమంటే విడిచి పెట్టేస్తున్నారు

### నీళ్లున్నా ప్రాజెక్టు కట్టుకోలేని దుస్థితి
### స్తంభించిన రాజోలిబండ కుడి కాలువ పథకం పనులు
### దీనికి తుంగభద్ర నుంచి 4 టీఎంసీల కేటాయింపులు


కర్నూలు :తుంగభద్ర నదికి సమీప ప్రాంతాలవి. అతివృష్టి, అనావృష్టి బాధిత పల్లెలవి. నీటి వసతి కల్పిస్తే చక్కని పంటలు పండే నేలలే అవి. ప్రభుత్వ చిత్తశుద్ధి లేక సాగు, తాగునీటికి అల్లాడుతున్నాయి. రాజోలిబండ కుడి కాలువ పథకం కింద కర్నూలు జిల్లాలోని పది మండ లాలకు సాగునీటి వసతి కల్పించే ఆస్కారముంది. ఈ పథకం పూర్తయితే మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజక వర్గాల్లోని 40 వేల ఎకరా లు సస్యశ్యామలం అవుతాయి. కృష్ణా ట్రైబ్యునల్ ఈ పథకానికి 4 టీఎంసీల నీటిని కేటాయించింది. తుం గభద్ర డ్యాంకు దిగువన 120 కి.మీ దూరంలో రాజోలిబండ మళ్లింపు ఆనకట్ట ఉంది. అక్కడి నుంచి నీటిని కొంతమేర గ్రావిటీతో, మరికొంత ఎత్తిపోతల సాయంతో ఆయకట్టుకు అందించే పథకానికి తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.1,985.42 కోట్ల అంచనా వ్యయంతో పాలనామోదం ఇచ్చారు. 2019 జనవరిలో టెండర్లు పిలిచారు. ఈ పనులను రూ.1,631.34 కోట్ల వ్యయంతో నాగార్జున కన్‌స్ట్రక్షన్ కంపెనీ చేజిక్కించుకుంది. ఒప్పందమూ కుదిరింది. ఇప్పటికే పథకం



అందుబాటులోకి రావాల్సి ఉన్నా వైకాపా ప్రభుత్వం నిధులు ఇవ్వకపో వడంతో అడుగు ముందుకు పడటంలేదు. ఇంతవరకు సుమారు రూ.13 కోట్ల విలువైన పనులే జరిగాయి. కొంతమేర చేశారు. గేట్లకు తలుపుల బిగింపు, కాలువకు అనుసంధానం పూర్తిచేయాలి. 46 కి.మీ మేర ప్రధాన కాలువ తవ్వకానికి భూసేకరణ పాక్షికంగా జరిగింది. రెండు జలాశయాలకు నీటిని మళ్లించేలా పైపులైను వేసేందుకు చేపట్టిన భూసేకరణ కొలిక్కిరాలేదు. ప్రధాన కాలువకు 1,387.47 ఎకరాలు, పంపుహౌస్‌లు, పైపులైన్ల ఏర్పాటుకు 167.236 ఎకరాలు, జలాశయాల నిర్మాణానికి 2,290 ఎకరాలు, డిస్ట్రిబ్యూటరీల నిర్మాణానికి 2,025 ఎకరాల భూమి అవసరం.

# జేవీవీ ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు

కావలి: జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా జేవీవీ ఆధ్వర్యంలో పట్టణ రెడ్‌క్రాస్ భవనంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు జరిగాయి. పట్టణ పరిధిలోని పాఠశాలల నుంచి దాదాపు 170మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేవీవీ పట్టణ శాఖ అధ్యక్షుడు తోట వెంకటేశ్వర్లు తదుపరి శాస్త్రీయ నృత్య పోటీలు జరుగుతా యన్నారు. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో ఒక్కో పాఠశాల నుంచి ఇద్దరికి మాత్రమే అవకాశముంటుందని జేవీవీ మహిళా నేత సీ శారద తెలిపారు. పాల్గొనే విద్యార్థులు పూర్తి వేషధారణతో రావాలని కోరారు. కార్యక్రమంలో జేవీవీ బాధ్యులు ఖాదర్‌బాష, హరనా?థ్, కె నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# తెదేపా నాయకుల బ్యానర్ల దహనం

నగరి:నగరి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, నియోజకవర్గ బాధ్యుడు గాలి భానుప్రకాశ్ ఫ్లెక్సీలతో వైకాపా నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ఇరువురు నాయకుల ఫ్లెక్సీలను వైకాపా మహిళలు చీపుర్లు, చెప్పులతో కొట్టి వాటిని దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. మంత్రి రోజా ఇంటి వద్దకు తెదేపా మహిళలు చీర, సారెతో వచ్చి అవమానపరిచారంటూ.. ఇందుకు ప్రతిగా తెదేపా నాయకులను (ఫ్లెక్సీలతో) అవమానం చేస్తున్నట్లు వైకాపా నాయకులు పేర్కొన్నారు. మంత్రి రోజా ధైర్యంగా సవాల్ విసిరితే, అందుకు బదు లుగా తెలుగు మహిళలు మంత్రి ఇంటి వద్దకు రావడమేంటని విమర్శించారు. ఇలాంటి చర్యలు మరో సారి జరిగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందంటూ వారు



నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నీలమేఘం, నగరి, పుత్తూరు మున్సిపల్ వైస్ ఛైర్మన్లు బాలన్, శంకర్, జయప్రకాష్, ఎంపీపీలు భార్గవి, మునివేలు, దీప, వైకాపా జిల్లా కార్యదర్శి మేరి, కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అతీగతీ లేని లైనింగ్ పనులు!

గుంతకల్లు,:సరైన లైనింగ్ లేపోవటంతో గుత్తి ఉపకాలువ పాడైపోతోంది. దీని ఆధునికీకరణ, వంతెనల విస్తరణ, పిల్ల కాలువల రిపేర్లు తదితర పనులను చేపట్టడానికి తుంగభద్ర ఎగువకాలువ గుంతకల్లు డి విజన్ ఇంజినీర్లు ఆరునెలల కిందట ప్రభుత్వానికి రూ.70 కోట్లు కేటాయించాలని నివేదించారు. ఉన్నతా ధికారులు నిధులను విడుదల చేయకుండా నివేదికలను మూలనపడేశారు. రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వం కనీసం కాలువలను రిపేర్లు చేయడానికి, కాలువకు పడిన రంధ్రాలను మరమ్మతులు చే య డానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. గుంతకల్లులోని డివిజన్ కార్యాలయం ఆవరణ పిచ్చిమొ క్కలతో నిండిపోయి పాములు కార్యాలయంలోకి వస్తుండటంతో.. కార్యాలయం పరిసరాలను శుభ్రం చేయడానికి కూడా డివిజన్‌లో డబ్బులు లేక సిబ్బంది రూ.5 వేల వరకు చందాలు వేసుకుని శుభ్రం చేసుకున్నారు. డివిజన్‌లో పనిచేస్తున్న 30 మంది సిబ్బందికి ప్రభుత్వం ప్రతి నెలా రూ.20 లక్షల దాకా జీతాలు చెల్లిస్తున్నా.. పనులు చేయడానికి మాత్రం నిధులను కేటాయించడంలేదు. తుంగభద్ర ఎగువ కాలువకు చెందిన నీరే కాకుండా హంద్రీనీవా నీరు ప్రవహించే గుత్తి ఉపకాలువ గత 15 సంవత్సరాల నుంచి మరమ్మతులు చేయకపోవటంతో కాలువ మట్టితో నిండిపోతోంది. పట్టణానికి చెందిన మురుగునీరు కాలువ నీటిలో కలుస్తుండటంతో కలుషితమవుతోంది.గుంతకల్లులోని డివిజన్ కార్యాలయం ఆవరణ పిచ్చిమొ క్కలతో నిండిపోయి పాములు కార్యాలయంలోకి వస్తుండటంతో.. కార్యాలయం పరిసరాలను శుభ్రం చేయడానికి కూడా డివిజన్‌లో డబ్బులు లేక సిబ్బంది రూ.5 వేల వరకు చందాలు వేసుకుని శుభ్రం చేసుకున్నారు. కాలువ మొత్తం మొత్తం పొడవు 23 కి.మీ.లు. దీనిలో 210 క్యూసెక్కుల నీరు ప్రవహించాలి. ప్రస్తుతం రైల్వే మోరీల కిందనున్న ట్రఫ్‌ను విస్తరించక పోవడమే కాకుండా కాలువను మరమ్మతు చేయకపోవడంతో కాలువలో 110 క్యూసెక్కులకు మించి నీరు ప్రవహించడం లేదు. దీంతో రైతులు నష్టపోతున్నారు. కాలువ కింద 16,271 ఎకరాల ఆయకట్టు ఉంది. ఏ రోజు కూడా సాగునీరు మూడు వేల ఎకరాల ఆయకట్టుకు మించి అం దటం లేదు. దీంతో ఎక్కువ మంది రైతులు వర్షంపై ఆధారపడాల్సి వస్తోంది. తుంగభద్ర నీరు కాలువకు సరఫరా కావడంలేదు. హంద్రీనీవా నీటిని కాలువకు కేటాయించాలని ఇంజినీర్లు ప్రభుత్వానికి నివేదించారు. దీనికి ఉ న్నతాధికారులు అంగీకరించకుండా నివేదికలను మూలనపడేశారు. కాలువను విస్తరించి, లైనింగ్ పనులను పూర్తిచేస్తే ఆయకట్టుకు నీరు లభించే అవకాశం ఉంది. ప్రభుత్వం పూర్తిస్థాయిలో గుత్తి ఉపకాలువకు తుంగభద్ర నీటిని కానీ, హంద్రీనీవా నీటిని సరఫరాచేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. గుత్తి ఉపకాలువ ఆధునికీకరణ కోసం రూ.70 కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి నివేదించామని సంబంధిత



అధికారులు చెప్పారు. గుత్తి కాలువ కింద ఉన్న ఆయకట్టును హంద్రీనీవా ఆయకట్టుగా మార్చడానికి ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేస్తే.. కాలువ ఆధునికీకరణకు నిధులను కేటాయిస్తామని ఉన్నతాధికారులు స్పష్టం చేశారని చెప్పారు. కాలువ విస్తరణ, రైల్వే మోరీల కింద ట్రఫ్ (సిమెంటు కాలువ)ను వెడల్పు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు.

# ఇదోరకం దందా.. అక్రమార్కులకు అండా

రాజోలు:రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల్లో గోదావరి, సముద్రతీరంలోని ఇసుకతిన్నెలను వదలకుండా అక్రమ తవ్వకాలు సాగిస్తున్నారు. అధికారులు దాడులు చేసినా షారామాములే అన్నట్టుగా ఈ ఇసుకాసురులు వ్యవహరిస్తున్నారు. అటు రాజోలు, ఇటు పి.గన్నవరం నియోజకవర్గాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఇసుకదందా యథేచ్ఛగా నడుస్తోంది. ప్రకృతి విపత్తుల నుంచి తీరాన్ని రక్షించే ఇసుక తిన్నెలను ఇసుకాసురులు భక్షించేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకతవ్వకాలు చేస్తున్నారు. దీంతో తీరం వెంట ఉన్న పచ్చని పొలాలకు ఉప్పునీరు చేరి బీడు భూ ములుగా మారుతున్నాయి. ఈ ఇసు క అక్రమదందాకు కొందరు అధి కారులు అండగా ఉన్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రాజోలు నియోజకవర్గ పరిధిలోని అంతర్వేది నుంచి కరవాక వరకు 30 కిలోమీటర్ల మేర తీరం విస్తరించి ఉంది. ఒకప్పుడు సముద్రం చూడాలంటే ఇసుకతి న్నెలు ఎక్కి చూడాల్సి వచ్చేది. ప్రస్తుతం తీరం కంటే సముద్రమే ఎత్తులో కనిపించే పరిస్థితికి చేరింది. మలికిపురం మండలంలోని తూర్పుపాలెం తీరంలో ఇసుక యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. దీంతో తీరం వెంట ఉన్న గ్రామాల ప్రజలు ఆందోళనలకు గురవుతున్నారు. రాత్రులు ప్రారంభిస్తున్న తవ్వకాలు తెల్లవారుజాము వరకు అడ్డూఅదుపు లేకుండా ట్రాక్టర్లపై తరలించేస్తున్నారు. సీఆర్‌జడ్ పరిధిలో అరకిలోమీటర్‌లోపు ఎలాంటి చెరువుల తవ్వకాలు జరపకూడదనే ఆదేశాలు అక్రమార్కులకు పట్టడం లేదు. దీంతో సముద్ర పోటు సమయంలో స్థానిక తవ్వకాల ద్వారా నీరు గ్రామాల్లోకి చేరి పచ్చని పొలాలన్నీ చౌడుబారుతున్నాయి. స్థానికంగా ఉన్న ఉద్యాన పంటలు మాడిపోతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇసుక తవ్వకాలపై అధికారులు అనేక సార్లు దాడులు చేసినా పరిస్థితి ఏమాత్రం మారటంలేదు. ఏడాదిగా సాగుతున్న ఈ తవ్వకాలపై పలుమారు రెవెన్యూ, పోలీసులు దాడి చేస్తున్నా సమయంలో మాత్రం కొద్దిరోజులు నిలిపివేసి మళ్లీ ఆ దందాను ప్రారంభిస్తున్నారు. శంకరగుప్తం, అడవిపాలెం గ్రామాల్లో అనుమతులు లేకుండా తీరం నుంచి తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను ఇటీవల ఎస్ఈబీ అధికారులు స్వాధీనం చేసుకున్నా స్థానికంగా తవ్వకాలు ఆగడంలేదు. పి.గన్నవరం నియోజకవర్గ పరిధిలోని రైల్వే పనుల ప్రాంతంలోని తువ్వఇసుక, మట్టి యథేచ్ఛగా తరలిస్తున్నా సంబధిత అధికారులు కంటికి కనిపించకపోవడం విమర్శలకు తావిస్తోంది. కోటిపల్లివైపు నుంచి గోదావరిలో మండలంలోని శానపల్లిలంక గ్రామం ఏటుగట్టువరకు రైల్వేలైను నిర్మాణంలో భాగంగా మొదటిదశ స్తంభాల నిర్మాణ పనులు పూర్తయ్యాయి..ఈ సమయంలో అక్కడ గోదావరి నుంచి వెలికితీసిన గుట్టలు వేసిన ఇసుక, స్థంభాలు నిర్మాణంలో భాగంగా వచ్చిన మట్టిగుట్టలు ఉన్నాయి. రైల్వే అధికారులు తమపనులు పూర్తయిన తరువాత నిర్మాణ సామగ్రిని మరోచోట కు తరలించారు. దీంతో ఇక్కడ ఎవరూ కాపలా లేకపోవడంతో అక్రమార్కుల



కన్ను అక్కడున్న ఇసుక, మట్టిగుట్టలపై పడింది. ఈ నేపథ్యంలో గత కొంతకాలంగా రాత్రి సమయంలో జేసీబీల సహా యంతో గుట్టుచప్పుడు కాకుండా ట్రాక్టర్ల ద్వారా తరలించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నా రు. పలుమార్లు మట్టిరవాణా చేస్తున్న వాహనాలను పట్టుకున్నా ఎటువంటి చర్యలుతీసుకోకుండా వదిలివేయడంతో అక్రమార్కులకు వరంగా మారి ంది. స్తంభాల సమీపంలో తవ్వకాలు చేపట్టడంతో వరదల సమ యంలో మరింత గుంతలు ఏర్పడి రైల్వేలైను స్తంభాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. ఇటీవల కంకర మట్టికలిసిన తువ్వను తరలిస్తోన్న రెండు ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# అక్రమాలు మితిమీరాయి!

## - తనిఖీ కేంద్రాలు పూజ్యం

పలమనేరు:అనంతపురం, పుంగనూరు నుంచి పలమనేరు మీదుగా అనుమతి ఉన్నవి, లేనివి చెన్నైకి రవాణా చేస్తున్నారు. మూడేళ్ల క్రితం గ్రానైట్ లారీ వస్తే తనిఖీ కేంద్రాల వద్ద సోదా చేసేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. అంతా ఎక్కడో ఒకచోట సర్దుబాటు చేసి లారీలను దర్జాగా తరలిస్తున్నారు. కొన్నిచోట్ల అనుమతి ఉన్నా.. లీజు పీరియడ్ అయిపోయినా క్వారీ తవ్వకాలు కొనసాగుతున్నాయి. అధికారులు క్వారీ రాళ్లను అక్రమంగా తరలించే వాహనాలను తనిఖీ చేయడానికి ప్రత్యే కంగా తనిఖీ కేంద్రాలు లేవు. సాధారణంగా అటవీశాఖ, ఆర్టీవో విభాగాల అధికారుల చెక్‌పోస్టులు ఉన్నాయి. భూగర్భ గనుల శాఖ అధికారులు ఈ చెక్‌పోస్టుల్లోనే ఒకచోట కూర్చుని తనిఖీలు చేయాల్సిన పరిస్థితి. అలా పుంగనూరులో అటవీశాఖ వారు ఓ తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అందులోనే మైన్స్ అధికారులు ఉండేవారు. బైపాస్ రావడంతో అదీ మూతపడింది. దాంతో వీరు తనిఖీలు చేయడానికి స్థలమంటూ లేకపోయింది. దాంతో అక్రమాలకు అడ్డులేకుండా పోయింది. రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు కుప్పంలోని క్వారీ అక్రమాలపై ఇటీవల ఏపీ, తమిళనాడు రాష్ట్రాల సీఎస్‌లకు లేఖ రాశారు. అయినా దానిపై ఎలాంటి స్పందన లేదు. అధికారులు తాము నిఘా పెంచామని తూతూ మంత్రంగా జరిమానాలు వేసి చేతులు దులుపుకొంటున్నారు. కుప్పం ప్రాంతంలో 40 క్వారీలను సీజ్ చేసినట్లు అధికారులు చెబుతున్నారు. మొబైల్ పార్టీలు తిరుగుతూ నిఘా పెంచుతున్నామని అంటారు. కానీ రోజూ పలమనేరు మీదుగా లారీలు తమిళనాడుకు తరలిపోతుంటాయి. ఇక



లారీలో నిబంధనలకు విరుద్ధంగా రాళ్లను లోడ్ చేసి తరలిస్తుంటారు. రెండు నెలల క్రితం లారీలో మితిమీరిన బరువు ఉండటంతో రాష్ట్ర సరిహద్దులోని సామసేనుమిట్ట వద్ద లారీ పక్కకు వాలింది. దానిపై ఎలాంటి కేసు నమోదు కాకపోవడం గమనార్హం. ఇప్పుడు అధికార పార్టీ అండదండలు ఉంటే తప్పా క్వారీ నిర్వహణకు వీల్లేదు. అనుమతుల సమయంలో రెవెన్యూ సిబ్బంది సరైన సర్వేలు చేయకుండా లీజు తీసుకున్న వ్యక్తి ఎక్కడ చెబితే అక్కడ కొలతలు వేసి భూమి అప్పగిస్తున్నారు. ఒకప్పుడు జిల్లా వ్యాప్తంగా 500 క్వారీలు ఉండేవి. కొన్ని మూతపడగా ప్రస్తుతం 300 వరకు మిగిలాయి. రాయిని ఇతర దేశాలకు ఎగుమతి చేయడం తగ్గింది. దాంతో అక్రమ రవాణా కూడా పెద్దగా లేదు. ఇతర శాఖల చెక్‌పోస్టుల్లోనే ఉండి మేము తనిఖీలు చేస్తుంటాం. ఇంకా మొబైల్ బృందాలు కూడా ఉన్నాయి. ఒక నెలలో 14 కేసులు నమోదు చేశాం. రూ.7 లక్షల వరకు అపరాధం వసూలు చేశాం.


# ఇళ్లెక్కడ.. ఇంకెప్పుడు..?

రాజమహేంద్రవరం :పేదల ఇళ్ల నిర్మాణాన్ని నవరత్నాల్లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నా.. నిర్మాణాల్లో ఆశించిన కదలిక లేదు. నిర్మాణ వ్యయం పెరిగిన వేళ.. కనీసం రూ.3.5 లక్షలు ఇస్తే తప్ప సొంతింటి కల నిజమయ్యేలా లేదు. దీంతో ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు.. డ్వాక్రా రుణాల కింద రూ.35 వేలు ఇస్తాం.. ముందుకు రండని అవగాహన కల్పిస్తున్నా లబ్ధిదారులు సాహసించడం లేదు. 2020 డిసెంబరులో ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపనకు సర్కారు శ్రీకారం చుట్టినా.. నేటికీ నిర్మాణాలు కొలిక్కి రాలేదు. ఈ ఉగాది నాటికైనా కొన్ని నిర్మాణాలు పూర్తిచేసి గృహప్రవేశాలు జరిగేలా చూస్తే అదే పది వేలని లక్ష్యాలు నిర్దేశించుకున్నారు. ఈ లక్ష్యాలు చేరుకోడానికి ఆపసోపాలు పడాల్సివస్తోంది. మౌలిక వసతుల లేమి, ఇతర ప్రతికూల పరిస్థితులు అధిగమిస్తేనే సొంతింటి కల సాకారానికి అడుగులు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. జియో ట్యాగింగ్ జరిగితే పథకం పట్టా లెక్కి నట్లే అని లెక్కలు చూపుతున్నా.. క్షేత్రంలో నిర్మాణాలు ఆశించిన స్థాయిలో లేవు. హెచ్చుసంఖ్యలో పునాది స్థాయిలోపే.. గోతులు తవ్వి వదిలేసినవి.. ఆ పనులు సైతం ప్రారంభించనివే ఉన్నాయి. కాకినాడ జిల్లాలో బీబీఎల్ స్థాయిలో 40,821 ఉన్నాయి. కాలనీల్లో రూ.32.70 కోట్లతో నీటి సౌకర్యాలు, రూ.9.12 కోట్లతో అప్రోచ్ రోడ్డు, అంతర్గత రహదారులు, కల్వర్టు పనులు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. 373 కాలనీలకు విద్యుత్తు సరఫరాకు రూ.219 కోట్లతో ఓవర్‌హెడ్ లైన్స్ నెట్‌వర్క్ అభివృద్ధి చేస్తున్నట్లు ప్రకటించారు. 7,548 గృహాలకు విద్యుత్తు.. 7,609 ఇళ్లకు నీటి వసతి కల్పించామనేది అధికారిక లెక్క. తూర్పుగోదావరి జిల్లాలో 1.46 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇస్తే..



తొలిగా పూర్తయిన నిర్మాణాలు 15 వేల లోపే. రెండేళ్లు గడుస్తున్నా.. పునాది స్థాయిలోపు (బీబీఎల్) నిర్మాణాలు 27,371 ఉన్నాయి. 7,018 ఇళ్లకు విద్యుత్తు.. 7,371 గృహాలకు నీరిచ్చినట్లు చూపారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 243 కాలనీల్లో గృహ నిర్మాణం చేపట్టాలన్నది లక్ష్యం. తొలిగా 25,026 మందికి పీఎంఏవై – వైఎస్సార్ పట్టణ పథకం ద్వారా, గ్రామీణ పథకం కింద 9,238 ఇళ్లు కట్టాలన్నది లక్ష్యం. ఇక్కడ బీబీఎల్ స్థాయిలో ఏకంగా 11,164 గృహాలు ఉన్నాయి. 2,872 ఇళ్లకు విద్యుత్తు, 3,006 ఇళ్లకు తాగునీరిచ్చామని తెలిపారు. విద్యుత్తు స్తంభాలు, పైపులైన్లు, రోడ్ల సమస్య చాలాచోట్ల వేధిస్తోంది. అయిదు బోర్లు వేసి.. దారులు చూపినా.. డ్రెయినేజీ, విద్యుత్తు పూర్తిగా లేదు. రాజమహేంద్రవరం పేదలకు స్థలం ఇవ్వగా దూరమని వారు రావడం లేదు. కట్టకపోతే రద్దనే భయంతో కొందరు పునాదులు తవ్వారు.

# ఇంటింటికీ శుద్ధజలం పనుల్లో తీవ్ర జాప్యం



గూడూరు:తెదేపా హయాంలో పెద్దఎత్తున నిధులు కేటాయించగా గడువు మీద గడువులు ఇస్తున్నా పనులు కొలిక్కి రావడం లేదు. పెండింగ్ బిల్లులు.. స్థల సమస్యలు వెరసి నాలుగేళ్లయినా 50 శాతం మించి పూర్తికాలేదు. ఈ ఏడాది మార్చి ఆఖరుతో గడువు పూర్తికానుండగా ముగించడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లాలోని ప్రధాన పట్టణాలైన నాయుడుపేట, సూళ్లూరుపేట, పుత్తూరు దాహార్తి తీర్చడానికి గత తెదేపా ప్రభుత్వం రూ.468.25 కోట్లు కేటాయించింది. అప్పట్లోనే నాయుడుపేట, సూళ్లూరుపేట పట్టణాలకు రూ.56 కోట్ల మేర నిధులు విడుదలయ్యాయి. ఆసియా ఇన్‌ఫ్రా, ఇన్‌వెస్ట్‌మెంట్ బ్యాంకు ద్వారా నిధులు కేటాయించగా కండలేరు నుంచి నీటిని అందించడం లక్ష్యం. వైకాపా అధికారంలోకి వచ్చాక పనులు రెండేళ్లపాటు పక్కన పెట్టేశారు. అనంతరం మొదలైనా ప్రధాన గొట్టపు మార్గాల పనులు 80%, పట్టణాల్లో పంపిణీ వ్యవస్థ పనులు 50% వరకు మాత్రమే పూర్తిచేశారు. రిజర్వాయర్ల పనుల్లో ఆరంభ శూరత్వమే : కండలేరు నుంచి రెండు పట్టణాలకు శుద్ధజలం ఇవ్వాల్సి ఉంది. ఇందుకు నాయుడుపేట పట్టణంలోని జువ్వపాళెం.. సూళ్లూరుపేట మండలం మంగళంపాడు వద్ద ఎస్ఎస్ ట్యాంకులు నిర్మించాల్సి ఉంది. సింగమాల నుంచి జువ్వపాళెం వరకు గొట్టపు మార్గం పనులు దాదాపు పూర్తిచేశారు. పట్టణంలో మూడుచోట్ల ఓహెచ్ఎస్ఆర్ పనులు జరుగుతున్నాయి. తుమ్మూరులో నిర్మించాల్సిన ట్యాంకుకు నిధులు సరిపోయే పరిస్థితి లేదు. మంగళంపాడు వద్ద ఎస్ఎస్ ట్యాంకు నిర్మాణం పూర్తిచేయాల్సి ఉంది. ప్రధానవనరు నుంచి గొట్టపు మార్గాల పనులు పూర్తికాగా పట్టణంలో పంపిణీ వ్యవస్థ పనులు చేస్తున్నారు. ఓహెచ్ఎస్ఆర్ నాలుగుచోట్ల నిర్మించాల్సి ఉండగా రెండుచోట్ల పనులు జరుగుతున్నాయి. మరో రెండుచోట్ల ప్రారంభించాల్సి ఉంది. ఈ పథకాలకు సంబంధించి రూ.40 కోట్ల బకాయిలు ఉన్నట్లు సమాచారం. బిల్లులు ఆలస్యం అవుతున్నా నేతల ఒత్తిడితో ఏడాదిగా పనులు చేస్తున్నారు. ఇప్పటికే రెండు దఫాలు గడువు పొడిగించగా మరో ఏడాది పొడిగించినా పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. రెండు రిజర్వాయర్ల పనులకు మట్టి నమూనాలు ప్రస్తుతం అందులో నీరుండటంతో ఆలస్యం కానున్నాయి. పట్టణాల్లో తాగునీటి పనులు ఎక్కడా ఆగలేదు. సమాంతరంగా జరుగుతున్నాయి. రిజర్వాయర్ల నిర్మాణానికి సంబంధించిన పనులు త్వరలో మొదులుపెడతాం. రెండుచోట్లా ఓహెచ్ఎస్ఆర్‌లు ప్రారంభించాల్సి ఉంది.

# ధాన్యం కొనుగోళ్లలో దళారులతో కుమ్మక్కు..!



కాకినాడ : ధాన్యం అమ్మి రెండు నెలలు సమీపిస్తున్నా.. రైతుల బ్యాంకు ఖాతాలకు డబ్బులు జమ కాలేదు. రైతు భరోసా కేంద్రంలో ధాన్యం నమూనాలు చూపి, నిబంధనల ప్రకారం విక్రయించినా.. ఎందుకు జాప్యమ వుతుందో తెలియక రైతులు ఆర్బీకేల చుట్టూ తిరుగుతున్నారు. దీనిపై రైతులు గట్టిగా నిలదీస్తే అసలు విషయం వెలుగులోకి వచ్చింది. సేకరించిన ధాన్యానికి ఆర్బీకేలో ఎఫ్‌టీవో నంబర్లు జారీ చేయలేదు.. ఇదేమని ప్రశ్నిస్తే దళారీ దగ్గరకు వెళ్లాలని ఆర్బీకేలోని సాంకేతిక సిబ్బంది సమాధానమిచ్చారు. అతని వద్దకు వెళ్తే.. కాలయాపన చేస్తున్నా ఖాతాల్లో డబ్బులు పడడంలేదు. ఆర్బీకేల ద్వారా సేకరించిన ధాన్యానికి ఎఫ్‌టీవో నంబర్లు జారీ చేయని విషయం జిల్లా పౌరసరఫరాల సంస్థ కార్యాలయానికి చేరింది. దీనిపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని సంబంధిత శాఖ అధికారిని ఆదేశించారు. తాళ్లరేవు మండలం, చొల్లంగి ఆర్బీకే పరిధిలో ఆరుగురు రైతులు 2022, డిసెంబరులో సు మారు 10 టన్నుల ధాన్యాన్ని విక్రయించారు. వీరంతా నిబంధనల ప్రకారం మిల్లుకు తరలిం చారు. ఒక్కో రైతు ఎంత మొత్తంలో ధాన్యాన్ని విక్రయించారో వేర్వేరుగా ఎఫ్‌టీవో జారీ చేయాలి. ఇప్పటికీ ఈ ప్రక్రియ జరగలేదు. అసలు ధాన్యం తరలించిన వాహనాలకు ట్రక్ షీట్ తయారు చేశారా? ఈ ధాన్యం సీఎంఆర్‌కు నిర్దేశించిన మిల్లుకు వెళ్లిందా... అలా జరిగితే ఎఫ్‌టీవో ఎందుకు జారీ చేయలేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ రైతుల నుంచి ఆర్బీకే సిబ్బంది ధాన్యం సేకరించారని చెబుతున్నా... మధ్యవర్తి ద్వారా వీటిని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. దళారీ, ఆర్బీకే సిబ్బంది కుమ్మక్కై ఇప్పటికీ రైతులకు ఎఫ్‌టీవోలు జారీ చేయలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదే నెలలో విక్రయించిన ఇతర రైతుల ఖాతాల్లో డబ్బులు జమకావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఖరీఫ్‌లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినా కొన్ని చోట్ల సిబ్బంది, దళారులు కుమ్మక్కై చేతివాటం ప్రదర్శిస్తున్నారు. క్షేత్రస్థాయిలో కస్టోడియన్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ పరిస్థితి నెలకొందని పౌరసరఫరాల సంస్థ అధికారులే చెబుతున్నారు. చొల్లంగి ఆర్బీకే ద్వారా 2022, డిసెంబరు 20న 75 కిలోల చొప్పున 32 ధాన్యం బస్తాలను అమ్మాను. జట్టుకు కూలీ ఇవ్వాలని రూ.3 వేలు వసూలు చేశారు. ఇప్పటి వరకు నా ధాన్యం సొమ్ములు జమ చేయలేదు. ఇదేంటని సాంకేతిక సహాయకుణ్ని అడిగితే మధ్యవర్తిని కలవాలని సూచించారు. ఆయన్ను అడిగితే డబ్బులు ఇస్తామని తిప్పుతున్నారు. టెక్నికల్ అసిస్టెంట్‌కు ఆధార్‌కార్డు, సీసీఆర్‌సీ కార్డు, బ్యాంకు ఖాతా నకళ్లను అందజేశాను. ఇతర రైతులకు డబ్బులు జమ కావడంతో ఎఫ్‌టీవో నంబరు అయినా ఇవ్వాలని కోరితే.. ఇప్పటికీ చెప్పలేదు. నేను కౌలు రైతుని. అప్పు చేసి సాగు చేశాను. నాకు న్యాయం చేయండి.

# కలవరపెడుతున్న వైరస్

## - ఎక్కడికక్కడ పందుల మృతి

ధవళేశ్వరం:తూర్పుగోదావరి జిల్లాలోని బొమ్మూరు, ధవళేశ్వరం, కడియం పంచాయతీల పరిధిలో వైరస్ సోకడంతో పదుల సంఖ్యలో పందులు మృత్యువాత పడుతున్నాయి. ధవళేశ్వరం, బొమ్మూరు పంచాయతీల్లో ఆ సంఖ్య రోజుకు 30 నుంచి 40గా ఉందని పంచాయతీ సిబ్బంది చెబుతున్నారు. దీంతో పందుల కళేబరాల నుంచి నమూనాలు సేకరించిన పశుసంవర్ధక శాఖ అధికారులు పరిశీలనకు పంపించారు. వీటి మృతికి స్వైన్ ఫీవర్ వైరస్ కారణమని నిర్ధారణకు వచ్చారు. వ్యాధి సోకిన పందులు నిమిషాల వ్యవధిలోనే మృతి చెందుతున్నాయని సంబంధిత అధికారులు చెబుతున్నారు. వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు టీకాలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. పందులకు టీకాల కోసం పెంపకందార్లు స్థానిక పశువైద్యులను సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు. వ్యాధి లక్షణాలు: పందుల శరీర ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయిలో పెరగుతుంది. జ్వరాన్ని తట్టుకోలేక ఫిట్స్‌కు గురవుతాయి. తర్వాత కొద్ది సమయానికి మరణిస్తాయి.కళేబరాలతో ఇబ్బందులు: కళేబరాలను రహదారుల చెంతన, మురుగు కాలువల్లో పడేస్తున్నారని ధవళేశ్వరం పంచాయతీ కార్యదర్శి డి.సూరిబాబు పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో కళేబరాలు పడేయడం



వల్ల ఇతర జీవాలకు సోకే ప్రమాదం ఉందన్నారు. రోజువారీ పారిశుద్ధ్య పనులతోపాటు నిత్యం పదుల సంఖ్యలో చనిపోతున్న పందులను తరలించి పూడ్చిపెట్టడం ఇబ్బందిగా మారిందని పంచాయతీ సిబ్బంది వాపోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఈ వ్యాధిని కనుగొన్నారు. ప్రధానంగా పశ్చిమగోదావరి, కోనసీమ జిల్లాల్లో వ్యాప్తి అధికంగా ఉంది. ఇప్పటికే సీతానగరం, కోరుకొండ తదితర మండలాల్లో టీకాల కార్యక్రమాన్ని వేగవంతం చేశాం. కడియంలోని ఓ పెంపకందారుడి పందుల నుంచి రక్త నమూనాలను సేకరించి వైరస్‌ను నిర్ధారించాం. అతడికి చెందిన సుమారు 20 పందుల ఒకేసారి మృత్యువాత పడ్డాయి.

# కొత్తరకం కలుపుతో అనర్థమే!



నందిగామ, : అన్నదాతను కలవరపెడుతున్న కొత్తరకం కలుపు మొక్కలపై ఆంధ్రజ్యోతి కథనానికి శాస్త్రవేత్తలు స్పందించారు. ఎన్టీఆర్ జిల్లాలోని పలు మండలాలలో విస్తారంగా వ్యాప్తి చెందుతున్న కలుపు మొక్కలను లామ్, కేవీకే శాస్త్రవేత్తలు పరిశీలించారు. నందిగామ మండలం జొన్నలగడ్డ పరిసర ప్రాంతాలలో శాస్త్రవేత్తలు పర్యటించి కలుపు మొక్కలను నిశితంగా పరిశీలించారు. కృషీ విజ్ఞాన కేంద్రం గరికపాడుకు చెందిన శాస్త్రవేత్త డాక్టర్ పి.వెంకటసుబ్బయ్య తన బృందంతో మొక్కల పరిశీలన అనంతరం ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ఎజిడేటమ్ కొనజైజీస్ అనే ఈరకం మొక్క అస్టజేసీ జాతికి చెందినదిగా ప్రాథమికంగా నిర్దారణ చేశారు. ఈ మొక్కకు వేగంగా వ్యాప్తి చెందే లక్షణం ఉందని, ఇది మెక్సికో నుంచి అలంకరణ మొక్కగా మనదేశానికి దిగుమతి అయినట్టు చెప్పారు. ఆ దేశంలో ఈమొక్కను మెక్సికన్ డెవిల్ అని పిలుస్తారని చెప్పారు. గుర్రపు డెక్క కూడా అప్పట్లో అలంకరణ మొక్కగానే ఇండియాకు వచ్చిందని, నేడు ఆ మొక్కలు రైతులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నాయన్నారు. ఈ మొక్కలు దట్టంగా గుబురుగా పెరగడం వల్ల భవిష్యత్‌లో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. దీని వేరు భూమికి సమాంతరంగా ఉండి విశాలంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. ఈ మొక్కల కొమ్మలు కూడా మొలకెత్తుతాయని చెప్పారు. దీని వల్ల గట్ల వెంట పశువుల మేత దెబ్బతింటుందన్నారు. గుర్రపుడెక్క, వయ్యారిభామ, పిచ్చిబెండ మొక్కల విషయంలో రైతులు ఎలా జాగ్రత్తలు తీసుకుంటారో అదే తీరున ఈ మొక్క పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొక్కదశలోనే నివారణ చర్యలు చేపట్టాలని, దీని నివారణకు 2, 4డి సోడియం సాల్ట్ లేదా 2, 4డి అమ్మోనియం సాల్ట్‌ను పిచికారీ చేయాలని సూచించారు. లీటరు నీటికి పది మిల్లీలీటర్లు మందు కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈ మందులు పిచికారీ చేయాలంటే మూడు కిలోమీటర్ల మేర పత్తి పంట ఉండ కూడదని, ఈ మందు పిచికారీ చేస్తే పత్తి పంట పూర్తిగా దెబ్బతింటుంది కనుక రైతులు జాగ్రత్త వహించాలని సూచించారు. మొక్క వ్యాప్తి నివారణకు రైతులు కనీసం మూడు సంవత్సరాలు మొక్కదశలోనే చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. మొక్క నివారణకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ పీఎన్ శివప్రసాద్, డాక్టర్ ఆర్.ప్రభావతి, మన్నెం రాజనరసింహ తదితరులు పాల్గొన్నారు.


# రోగాలు పీడిస్తున్నాయ్!



సత్తెనపల్లి :సత్తెనపల్లిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఒక విద్యార్థినికి ఆటలమ్మ ఇన్‌ఫెక్షన్ సోకింది. అదే తరగతి గదిలోని మరో ఐదుగురికి కూడా సోకడంతో పాఠశాలకు దూరమయ్యారు. నర సరావుపేటలోని ఓ పాఠశాలలో పదుల సంఖ్యలో ఇన్‌ఫెక్షన్‌కు బాధితులయ్యారు. చిలకలూరిపేటకు చెందిన ప్రైవేట్ ఉద్యోగి కుటుంబం ఇటీవలే వివాహానికి దూర ప్రాంతానికి వెళ్లి వచ్చింది. ఆ తరువాత భార్యాభర్తకు జలుబు, దగ్గు ఆ తరువాత జ్వరం రాగా, రెండ్రోజులకే ఇంట్లోని ముగ్గురు పిల్లలకు సోకింది. ఇలా వేలాది కుటుంబాలు జ్వరం, జలుబు, దగ్గులాంటి సమస్యలతో బాధప డుతున్నాయి. వేసవిని తలపించేలా పగటి పూట ఎండలు మండిపోతున్నాయి.. రాత్రయితే చలిగాలులు వీస్తున్నాయి.. ఈ విభిన్న వాతావరణం పిల్లల్లో కల్లోలం రేపుతోంది. చలికాలం పోయి వేసవి వచ్చే ముందు వాతావరణ మార్పులతో వ్యాధుల వ్యాప్తి సర్వసాధారణం. అయితే ఎప్పుడూ ప్రబలే వ్యాధులు కాకుండా కాలానుగుణ సీజన్‌లో ఎలాంటి అనారోగ్య సమస్యలు పిల్లల్లో వస్తాయో ఇప్పుడు అవి కనిపిస్తుండటం పెద్దల్లో ఆందోళన రేపుతోంది. వాతావరణంలో మార్పులకుతోడు దోమల విజృంభణ పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. కలుషిత నీరు, ఆహారంతో అతిసారం బారినపడి విద్యార్థులు పాఠశాల లకు గైర్హాజరవుతున్నారు. జిల్లాలో గత పది రోజుల వ్యవధిలో కనిష్ఠ ఉష్ణోగ్రత 14 నుంచి 15 సెల్సియస్ డిగ్రీలుగా నమోదైంది. అదే గరిష్ఠ ఉష్ణోగ్రత 33 నుంచి 35 డిగ్రీలుగా నమోదైంది. అటు చల్లదనం.. జాగ్రత్తలు పాటించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. నరసరావుపేట ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలకు అనారోగ్య సమస్యలతో రోజూ 70 నుంచి 90 మంది వరకు చిన్నారులు వస్తున్నారు. సత్తెనపల్లి ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలకు 40 నుంచి 50 మంది, పెదకూరపాడు ఆసుపత్రులకు 15 నుంచి 25 మంది చిన్నారులు అనారోగ్య సమస్యలతో వస్తున్నారు. 2 జిల్లాలోని అన్ని పట్టణాల్లోని ప్రైవేట్ ఆసుపత్రులు అనారోగ్య సమస్యలతో వచ్చే పిల్లలతో నిండుగా కనిపిస్తున్నాయి.

# ఆగని ఇసుక తవ్వకాలు

రేపల్లె, : తీర ప్రాంతంలో ఇసుక తవ్వకాలు ఆగడంలేదు. పత్రికల్లో కథనాలు వచ్చినా.. గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేసినా.. అధికారులకు ఫిర్యాదులు చేసినా అక్రమార్కులు అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు చేస్తూ రూ.లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది సమక్షంలోనే ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. రేపల్లె మండలం మోర్తోట ముక్తేశ్వరస్వామి ఆలయం సమీపంలో అధికార పార్టీకి చెందిన గ్రామ, మండల స్థాయి నాయకుడు వారం రోజులుగా డ్రెజ్జర్ల సహాయంతో ఇసుకను తోడుతున్నారు. తవ్విన ఇసుకను రెండు రోజుల నుంచి ఎక్స్‌కవేటర్ ద్వారా ట్రాక్టర్లలో నింపి తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టరు రూ.6 వేలకు అమ్ముకుంటున్నట్లు సమాచారం. ఆలయానికి ప్రమాదం అని తెలిసినా మమ్ముల్ని ఆపేది ఎవరంటూ రాత్రి పగలు తేడా లేకుండా



ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. ఆలయ సమీపంలో అడ్డగోలుగా తవ్వకాలు జరుపుతుంటే ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోకపోవడం ఏమిటని భక్తులు మండిపడుతున్నారు. రెవెన్యూ, పోలీస్, కృష్ణా రివర్ అధికారులకు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు తెలిపారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**